మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 08.07.2026 | సంపుటి : 01 | సంచిక : 183 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 08.07.2026 | Volume : 01 | Issue : 183 | Pages : 12 | Cost : 2/- |


# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

**రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు**

**పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్**

**సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరేందుకు ఉపయుక్తం**

**కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైవ్‌లోనే జీతాలు**

**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్,జూలై7 :** పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రా యపడ్డారు.

మిగతాది 2లో...



# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం**

**సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై7 :** తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం మిగతాది 2లో...




# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి**

**మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు**

**ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు**

**అహ్మదాబాద్,జూలై7 :** దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. మిగతా 2లో...



# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

**రూ.338 కోట్లతో నాలుగు లేన్ల ఆధునిక రహదారులు**

**నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**రంగారెడ్డి,జూలై7 :** రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లేన్ల రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మిగతాది 2లో...





## పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

**ఈసి నోటీసులపై ఢిల్లీ హైకోర్టులో కవిత పిటిషన్**

న్యూఢిల్లీ,జూలై7 : పార్టీ పేరు మార్చుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై కల్వకుంట్ర కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఖరారుపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టులో న్యాయ పోరాటానికి దిగారు.మిగతాది 2లో...

# ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

## ఈ25 పెట్రోల్ పై కేంద్రం కీలక ప్రకటన

**ఈ25 పెట్రోల్ పై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచన**

**వాహనాలపై ఈ25 అనుకూలతపై ఇంకా పరీక్షలు జరుగుతున్నాయని వెల్లడి**

**ఈ20 పెట్రోల్ పై మైలేజ్, ఇంజిన్ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు**

**దశలవారీగా, ఆచితూచి మాత్రమే ముందుకు వెళ్తామని ప్రభుత్వ హామీ**

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా 25 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ25)ను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అటువంటి ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ వదంతుల నేపథ్యంలో వాహనదారుల్లో నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసే మిగతాది 2లో...




# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

**పదేళ్లపాటు అమలు చేయాలని నిర్ణయం**

**జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి రుణమాఫీ అమలు**

**ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించని వారిపై భూసేకరణ కత్తి**

**ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లింపు**

**చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం లో కీలక నిర్ణయాలు**



**అమరావతి,జూలై7 :** సీఆర్డీఏ సమావేశంలో ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024 జూన్ నుంచి భూములిచ్చిన వారికి రూ.40వేలు కౌలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. భూము లు ఇచ్చినప్పటి నుంచి 10ఏళ్లపాటు ఇది అమలు కానుంది. గ్రామకంఠాల్లో భూమి కోల్పోతున్న వారికి ఏటా రూ.10 వేలు ఇచ్చేందుకు అనుమతిని ఇచ్చింది. కొత్తగా పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయిం చింది. ఈ ఏడాది జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి ఈ మాఫీ అమలవుతు ంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశ ంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్,

మిగతాది 2లో...



# భోగాపురం సిద్ధం..

## విమానాశ్రయం త్వరలో ప్రారంభం

**భోగాపురం విమానాశ్రయాన్ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు**

**అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి**

**మోదీ సమయం ఖరారు చేస్తే ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడి**

**ఉత్తరాంధ్ర :** ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు నాంది పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మిగతాది 2లో...

## పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

**ఇంటింటి సర్వే జరపకుండా మజ్లిస్ శిబిరాల్లో ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపణ**

**బీఎల్‌ఓలు నిబంధనలు పాటించడం లేదని ఈసీకి ఫిర్యాదు**

**తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు**



# భోగాపురం సిద్ధం..

(మొదటి పేజి తరువాయి)

జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రారంభం అయిన వారం లోపు విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలను భోగాపురానికి మార్చి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.

# ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

(మొదటి పేజి తరువాయి)

ప్రయత్నం చేసింది. ఈ25 ఇంధనాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకువస్తున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్రం ఉద్ఘాటించింది. వివిధ వాహన మోడళ్లపై ఈ25 మిశ్రమం యొక్క అనుకూలతపై ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయని, పూర్తిస్థాయి నివేదికలు అందిన తర్వాతే దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ20 (20 శాతం ఇథనాల్) పెట్రోల్ సురక్షితమైనదని, అది సమర్థవంతంగా పనిచేస్తోందని వారు తెలిపారు.

ముడి చమురు దిగుమతులు తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, మరియు చెరకు రైతులను ఆదుకోవడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే నిర్ణీత గడువు కంటే ముందే భారత్ ఈ20 లక్ష్యాన్ని చేరుకుంది. అయితే, ఈ20 పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గడం, పాత వాహనాల ఇంజిన్ల పనితీరు దెబ్బతినడం వంటి ఆందోళనలు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ25 వస్తుందనే వార్తలు వాహనదారుల్లో మరింత ఆందోళన రేకెత్తించాయి. ఇటీవల ప్రభుత్వం ఈ22 నుంచి ఈ30 వరకు ఇథనాల్ మిశ్రమాలపై ఎక్సైజ్ సుంకం మినహాయింపు ఇవ్వడంతో ఈ25 త్వరలోనే వస్తుందనే ఊహాగానాలు పెరిగాయి. అయితే, ఈ20 తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా అది దశలవారీగా ఉంటుందని, వాహన తయారీ సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. ధృవీకరించని సమాచారాన్ని నమ్మి ఆందోళన చెందవద్దని కేంద్రం ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

హైదరాబాద్ పాతబస్తీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డిని కలిసిన ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరగడం లేదని, దానికి బదులుగా మజ్లిస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారానే ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఫారాల పంపిణీకే పరిమితం కాకుండా, పూర్తి చేసిన దరఖాస్తులను అప్‌లోడ్ చేసేందుకు వినియోగించే ఎన్నికల సంఘం అధికారిక యాప్‌ను సైతం మజ్లిస్ నేతలకే అప్పగిస్తున్నారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. పాతబస్తీతో పాటు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో చాలామంది ఓటర్లకు కనీసం దరఖాస్తు ఫారాలు కూడా అందలేదని వివరించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ సందర్భంగా పలు అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో కేవలం ఆంగ్ల భాషలో, జిల్లాల్లో తెలుగులో ఫారాలను పంపిణీ చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇంటింటి సర్వేను తప్పనిసరి చేయాలని, ఓటర్లు అందుబాటులో లేని పక్షంలో బీఎల్ఓలు కనీసం మూడుసార్లు వారి ఇళ్లను సందర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఓటర్ల జాబితా సవరణ కోసం జూన్ 25న ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. జూలై 31న ముసాయిదా జాబితాను, అక్టోబర్ 1న తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనుంది.

# పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ రక్షణ సమితి పేరు తన పార్టీకి కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరును ఖరారు చేయడానికి ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న లేఖ పంపిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు ప్రత్యామ్నాయమైన పార్టీ పేర్లు చెప్పాలి తప్ప.. టీఆర్ఎస్ వచ్చే విధంగా ఎలాంటి పేరు ఉండొద్దని ఈసీ తెలిపిందని కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణ రక్షణ సేన పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని, ఈసీ నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు సూచించింది. పిటిషన్ విచారణకు చేపట్టడమంటే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజి తరువాయి)

ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం. 2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండో దశ పూలింగ్‌లో భూమిలిచ్చిన రైతుల గురించి చర్చించారు. రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, మంత్రుల కమిటీ సిఫారసు మేరకు వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించారు. ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అమరావతి 25 టౌన్‌షిప్‌ల్లో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిలోగా భూమివ్వనివారికి రేపు భూ సేకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ 2.5 ఎకరాలకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రెండో దశ ల్యాండ్ పూలింగ్, రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులు సహా తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వివరించారు. సమావేశం అనంతరం మీడియాకు మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జరీబు భూములకు ఎకరానికి రూ.5 వేల చొప్పున, మెట్ట భూములకు ఎకరానికి రూ.3 వేల చొప్పున యాన్యుటీ పెంపునకూ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి ఏడాదికి రూ.10 వేల చొప్పున చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో భూములు ఇచ్చే రైతు కుటుంబాలకు వ్యవసాయ రుణమాఫీ అమలు చేయాలని అథారిటీ నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇంకా భూములు ఇవ్వని రైతులకు మంగళవారం రాత్రి వరకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఆ తర్వాతా భూములు ఇవ్వకపోతే బుధవారం నుంచి భూసేకరణ పక్రియను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే జారీ చేసిన ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్‌ను 2.5 ఎకరాల భూమికీ అమలు చేయనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానిటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, హెచ్ఆర్డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

(మొదటి పేజి తరువాయి)

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తనపై ఉంచిన విశ్వాసం వల్లే రాష్ట్రంలో కీలకమైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే రూ.85 కోట్ల విలువైన రహదారి పనులు పూర్తి చేశామని, మరో రూ.275 కోట్లతో పలు రహదారి అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు. అదనంగా రూ.100 కోట్ల విలువైన కొత్త రహదారి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. పార్టీలు వేర్వేరు అయినప్పటికీ అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, జాతీయ రహదారుల విస్తరణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.338 కోట్లతో 140కు పైగా రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీరెడ్డి పాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ.338 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇందులో సుమారు రూ.275 కోట్ల పనులు నేరుగా ఇబ్రహీంపట్నం పరిధిలో చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే రూ.2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

(మొదటి పేజి తరువాయి)

లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు. సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాము లయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్స్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్స్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# చరిత్ర సృష్టించిన మోదీ..

## ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని



**జకార్తా** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఇండోనేషియా పర్యటనలో చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. జకార్తాలో మంగళవారం ఇండోనేషియా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఇరు దేశాల మధ్య ఉన్న నాగరికత, చారిత్రక వారసత్వ సంబంధాలను గుర్తుచేస్తూ, ప్రాంతీయ స్థిరత్వం కోసం ఉమ్మడిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

భారత్, ఇండోనేషియాలను సముద్రాలు వేరుచేయడం లేదని, చరిత్ర, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలనే వారధులు రెండు దేశాలను అనుసంధానం చేస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. రామాయణ, మహాభారత కాలం నుంచి ఇరు దేశాల మధ్య దృఢమైన సాంస్కృతిక బంధం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా తమకు ఘన స్వాగతం పలికిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు, పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన అవకాశం కల్పించిన స్పీకర్‌కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఇండోనేషియా ఎన్నికల వ్యవస్థ ఆధునికీకరణకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) అభివృద్ధిలో తోడ్పాటునందిస్తామని, అదేవిధంగా ఇండోనేషియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భారత ప్రభుత్వ పథకాలను తమ దేశంలోనూ అమలు చేస్తామని గతంలో ఇండోనేషియా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "మిత్రుల మధ్య కాపీరైట్లు ఉండవు" అని మోదీ చమత్కరించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుహృద్భావ వాతావరణానికి ఈ వ్యాఖ్య అద్దం పట్టింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం రెండు దేశాల మధ్య సహకారం అత్యంత కీలకమని ప్రధాని ఉద్ఘాటించారు. జూలై 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు.

# సుద్దాల లో ఘనంగా MRPS 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 7 జులై 2026:** కొనరావుపేట సుద్దాల గ్రామంలో మాదిగ సంఘం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు మందకృష్ణ మాదిగ గారి పుట్టినరోజు వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది సందర్భంగా మాదిగ సంఘం అధ్యక్షులు దొబ్బల సంజీవ్ గారు మాట్లాడుతూ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ కులాల్లో ఉన్నటువంటి ఉపకులాలకు సమానంగా అందడం లేదని ఎస్సీ కులాలలో ఉన్నమాదిగలకు ఉప కులాలకు సమాన రిజర్వేషన్ అందించడానికి 1994 జులై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితినీ ఏర్పాటు చేసి 32 సంవత్సరాలుగా మాదిగ మాదిగ ఉపకులాలను చైతన్య పరుస్తూ మాదిగ కులం మరియు ఉపకులాలు రిజర్వేషన్ల వల్ల కోల్పోతున్న అవకాశాలను వారికి తెలియజేస్తూ సామాజిక రాజకీయ విద్య ఉద్యోగాలను సమాన అవకాశాలు కలగాలంటే ఉప కులాలకు రిజర్వేషన్ కలగాలని బలంగా నమ్మి 32 సంవత్సరాలు పోరాట ఫలితంగా మాదిగ ఉపకులల రిజర్వేషన్ సాధించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ గారు అన్నారు ఆయన ఆశయాల అనుకూలంగా ముందుకు సాగుతూ రిజర్వేషన్ పాలాలను ఎలాగు సాధించానమో రేపటి రోజు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునించారు.. ఈ సందర్భంగా నాయకులు గ్రామ సర్పంచ్ కుంటఎల్లి నాగరాజు, దొబ్బల లింగయ్య రాము, స్వామి ,నరేష్, ప్రణయ్ , మహేష్, ప్రభాకర్ సంజీవ్ రాజు బొట్టు రాజు, పరశు రాం, దండు నరసయ్య, ప్రభాకర్, ఓద్యారపు రాజయ్య,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

# రాజన్న గుడిలో ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో స్థానికులనే నియమించాలి

- ఇప్పటికే జరిగిన నియామకాలపై విచారణ చేపట్టాలి
- జిల్లా నిరుద్యోగ యువతీయువకులకు అన్యాయం జరుతుంటే అదిశ్రీనివాస్ ఏమి చేస్తున్నట్లు..?
- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 7 జులై 2026** రాజన్న గుడిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఎవైనా సరే..వాటిని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులను భర్తీ చేయాలని, ముందుగా స్థానికులకు అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు డిమాండ్ చేశారు.రాజన్న గుడిలో పలు విభాగాల్లో ఖాళీలు న్నాయని పేర్కొంటూ గతంలో ఉన్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు.

గతంలోస్థానికులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తుతం పక్కన పెట్టి..పలువురు మంత్రుల సిఫారసులతో భర్తీచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేలాది మంది నిరుద్యగ యువతీ యువకులున్నారని, వారికి కావాల్సిన అన్ని అర్హతలున్నాయని పేర్కొన్నారు. అలాంటప్పుడు..స్థానికులను కాదని ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో ఇతరులకు ఇవ్వడం కరెక్టు కాదన్నారు.అలాగే ఔట్ సోర్సింగ్‌పోస్టులు కావచ్చు...లేదా ఇతర పోస్టులు కావచ్చు.. భర్తీ విధానంలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేసారు.ముందుగా పోస్టులు ఉంటే.. వాటిని గుర్తించి ఒక పత్రిక ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. తద్వారా అర్హత ఉన్న అర్హులకు అవకాలు కల్పించాలే తప్ప దొడ్డి దారుల్లో భర్తీ చేయడం మంచి పద్దతి కాదన్నారు. ఈ విధానం వల్ల అన్ని అర్హతలున్న నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కొల్పోతారని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే మంత్రుల సిఫారసులతో భర్తీ జరిగిన ఔట్ సోర్సింగ్ పోస్టులపై విచారణ జరపాలని డిమాండ్‌చేసారు.ఇలా అడ్డదారుల్లో పోస్టులను భర్తీచేయడంతో పాటుగా స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు అన్యాయం జరుగుతుంటే అడ్డుకోవల్సిన బాధ్యత ప్రభుత్వ విప్ అదిశ్రీనివాస్ కు లేదా అని ప్రశ్నించారు.నిజంగా జిల్లా యువతీ యువకులకు న్యాయం జరగాలన్న చిత్తశుద్ధి అది శ్రీనివాస్ కు ఉంటే..పూర్తి స్థాయి విచారణకు అదేశించాలని డిమాండ్‌చేసారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోయినా... లేదా ఇటువంటి పరిస్థితులు తిరిగి పునరావృతం అయినా యువతీయువకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంలో నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. వెంటనే.. ఎన్ని పోస్టులు ఖాళీలున్నాయో.. పత్రిక ద్వారా ప్రకటించి... వాటి భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటుగా సదరు పోస్టుల్లో స్థానికులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేసారు.

# ప్రజల ప్రేమభిమానాలు విశ్వాసమే నిజమైన భద్రత

- ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్‌లను మరోసారి వెనక్కి పంపిన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రభుత్వం కేటాయించిన గన్‌మెన్ లను మరోసారి తిరిగి పంపించారు. ప్రజాప్రతి నిధిగా తనకు ప్రజల ప్రేమాభిమానాలు, విశ్వాసమే నిజమైన భద్రత అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యత అని, అదనపు భద్రత అవసరం లేదనే తన అభిప్రాయాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ప్రజలతో నిత్యం మమేకమై, అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిర్ణయం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని, నిరాడంబరమైన ప్రజాసేవ పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.

# తగ్గేదేలే అంటున్న చికెన్ ధరలు...!

- దజను కోడిగుడ్లు 80 నుంచి 100 పలుకుతుంది.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07** రాష్ట్రంలో చికెన్ ధరలు భగ్గుమంటున్నాయి. ఆది వారం రోజున కిలో స్కిన్ లెస్ చికెన్ రూ. 350 నుంచి 360 వరకు , బోన్ లెస్ చికెన్ రూ. 640 వరకు అమ్ముతున్నారు. ఎండా కాలంలో రూ. 300 వరకు పలికిన చికెన్ ధరలు వర్షాలు పడ్డాక తగ్గు తాయని భావించగా నేడు ఆ పరిస్థితి మాత్రం అందు కు భిన్నంగా మారింది.సాధారణంగా వాన కాలంలో తగ్గే చికెన్ ధరలు ఈసారి మాత్రం పెరుగుతూ నే ఉన్నాయి. కోడిగుడ్ల ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. ఇటీవల వరకు రూ. 80 లోపు దొరికిన డజను గుడ్లు.. ఇప్పుడు రూ. 90 నుంచి 100 వరకు చేరుకున్నా యి. ఒక్కో గుడ్డు ధర రూ.8 నుంచి రూ.8.50 మధ్య పలుకుతోంది.దీంతో ప్రతిరోజూ గుడ్లు వినియోగించే కుటుంబాలు ఖర్చును తగ్గించుకునే పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. వేసవి కాలం తర్వాత కోళ్ల ఉత్పత్తి తగ్గడం , పౌల్ట్రీ ఫీడ్ ధరలు పెరగడం , మార్కెట్ లో సరఫరా తగ్గిపో వడం ధరల పెరుగు దలకు ప్రధాన కారణాలుగా వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు హోటళ్లు , రెస్టారెంట్లు, శుభకార్యాల సీజన్ కారణంగా డిమాండ్ పెరగడంతో కూడా ధరలు మరింత ఎగబాకు తున్నాయని అంటున్నారు. మార్కెట్‌లో కొంత మంది వ్యాపారుల ఆధిపత్యం కూడా ధరలపై ప్రభావం చూపుతోందనే అభి ప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చికెన్ , గుడ్ల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని దీనితో నాన్ వెజ్ తినే సాధారణ మధ్యతరగతి చికెన్ కూరకు బదులు కోడి గుడ్లతో సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడబోతున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కవితా ఓ కవిత

## మహీ నన్ను మన్నించు



అందరూ నిద్రావస్థలో ఉన్న వేళ
తలాపునుంచి తరలి పోతాయి
సహజ వనరులు
యంత్ర భూతముల ఇనుప చేతులు
పుడమి ఎదలను
కుళ్ళబొడిచి
గుట్టలు గుట్టలుగా
నిశి రాతిరి
నడి వీధుల గుండా
తరలి పోతున్నది
తరగని సంపద
పర్యావరణం
ప్రకృతి వినాశనం
కళ్ళ ఎదురుగా
కనబడుతున్నా
అడ్డులేదు అదుపులేదు
చెట్లు మాయం
గుట్టలు మాయం
నోట్ల కట్టల
మాయోపాయం
పాలకుల
కపట ఉపాయం
దీని కట్టడికి
తరుణోపాయం
ఉందో లేదో
అంతా అయోమయం

అజయ్ గడిపల్లి రిపోర్టర్‌లిమంథని

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి:

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 7:** గౌరవ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ సభ్యులు చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 13వ, 27వ వార్డులను సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆగస్టు మొదటి వారంలోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లబ్ధిదారులను ఆదేశించారు.అలాగే, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందినప్పటికీ ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు వచ్చే సోమవారం లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో మంజూరు రద్దయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇంటింటా సర్వే కోసం అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వో) తిరిగి అందజేయాలని సూచించారు. అదేవిధంగా, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా స్థల యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, సరస్వతి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంగునూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ప్రజావాణి నంగునూరు, జూలై 7 :** నంగునూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, ఎమ్మార్పీఎస్ ఆశయాలను చాటుతూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్-- ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు, మండల ఇన్‌చార్జి ఆరేపల్లి కనకయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజయ్య, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి దేవులపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పల్నాటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాపిగారి నరేష్ మాట్లాడుతూ.. మాదిగల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యాలతో ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలకు పైగా ఉద్యమం కొనసాగిస్తోందన్నారు. యువత సామాజిక చైతన్యంతో ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఎమ్మార్పీఎస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కోమన్న, గారి బాలరాజు, పేరుమని యాదయ్య, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లి రమేష్, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి సురేష్ పాటు మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మాదిగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

- మందుముల పరమేశ్వర్‌రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ లక్ష 1,30,000 వేలు మహమ్మద్ రఫీ 60 వేలు బీ శ్రీనివాసరెడ్డి 60 వేలుశ్రీకాంత్ 60వేలు జె వీరు 34 వేలు బొర్రల అరుణ 27 వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బీరప్ప గడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, బజార్ జగన్నాథ్ గౌడ్, రాజేష్, నవీన్ యాదవ్, కుషాంగుల సతీష్ ముదిరాజ్, తూర్పాటి జంగయ్య, శ్రీరాములు, కాజా మూలన, సత్యనారాయణ, జగదీష్ ముదిరాజ్, శ్రీను, మంగళ నాగరాజ్, ఫహీమ్, వహీద్, , గీత ఇతర నాయకులు పాల్గొన్నారు

# అభయహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

- స్టార్ హాస్పిటల్ బృంద వైద్యసేవలో రాంపూర్ గ్రామ ప్రజలు.

**కోటగిరి/ప్రజావాణి:-** మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం అభయహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్టార్ హాస్పిటల్ బృందం యొక్క వైద్య పరీక్షలు,సూచనలు,ఉచిత మందులు వంటి సేవలను పొందారు.ఈ సందర్భంగా అభయ హస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ మాట్లాడుతూ.అభయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టార్ హాస్పటల్ సహకారంతో రాంపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేషమైన స్పందన వచ్చిందని.పేద, మధ్య తరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ సేవలను రాంపూర్ గ్రామంతోనే కాకుండా మునుముందు కోటగిరి మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగిస్తామని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో సర్పంచ్ షాంకి భాయ్ శంకర్,గ్రామ పెద్దలు రంగారావు సార్, డాక్టర్ బాలగంగాధర్,డాక్టర్ ఇర్ఫాన్ ఉద్దీన్,డాక్టర్ అఖిల్,డాక్టర్ గణేష్, నర్సింగ్ స్టాఫ్ పద్మ,అరవింద్, నందకుమార్,ఏక్బాల్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో వైటిడిప నిర్లక్ష్యం...?

- యాదాద్రిలో లక్షల రూపాయల ప్రజాధనం వృధా.
- అండర్ గ్రౌండ్ లోకి మురికి నీరు.
- విద్యుత్ గ్యాస్ పైప్ లైన్లకు పొంచి ఉన్న ప్రమాదం...?

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07**తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానంలో లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. లక్ష రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారుల పర్యవేక్షణ లోపం , ఆలయ ఇంజనీర్ల తప్పిదాలు యాదగిరిగుట్ట అంతర్గత వ్యవస్థలకు తీవ ప్రమాదంలో ఉందని , కోట్ల రూపాయల భారీ వేయంతో యాదగిరిగుట్ట పైన నిర్మించిన పెద్ద డ్రైనేజీ భవనంకు ఇలాంటి భద్రతా లేకుండా , ఆ డ్రైనేజీ నోరు తెరుచుకొని ఉన్నట్లుగా కనిపిస్తూ ఆలయ నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది. అటువైపు వెళ్లే మూగజీవాలు గానీ ప్రమాదవశాత్తు ఎవరైనా అందులో పడిపోతే ఆదుకునే మనిషి లేక ఇబ్బందులు పడే పరిస్థితిలు స్పష్టంగా కనబడుతున్నాయి. వై టి డి ఏ పరిధిలో 80 శాతం పనులు పూర్త వుతున్నాయని పత్రికా ముఖంగా డబ్బాలు కొట్టుకుంటున్న అధికారుల అసలు రంగు, ఈ అసంపూర్ణ నిర్మాణాల లీకేజీలతో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బట్ట బయలైయింది.

సాంకేతిక లోపం ఎక్కడుందంటే...

యాదగిరిగుట్ట కొండపై నుంచి ప్రవహించే మురికి నీరు ప్లాస్టిక్ వ్యర్థాలు , చిరుధాన్యాల గొనె సంచులు , వంటశాల పోట్టు వ్యర్థ జలాలు విభిన్న పాత్రల నుంచి వస్తున్న వరద నీరు ఇలా ఏదీ కూడా ఆ భారీ డ్రైనేజ్ భవనంలోకి చేరడం లేదు. ఇదంతా



ఒకపక్క వృధాగా పడి ఉండగా మురికి నీరంతా భవనం పక్కనుండి నేరుగా ఆలయానికి అత్యంత ముఖ్యమైన అండర్ గ్రౌండ్ మార్గంలోకి వెళ్ళిపోతుంది.

ముక్కులు దద్దరిల్లెల వెదజల్లుతున్న దుర్వాసన...

వంటశాల వ్యర్థ జరాలను ఒక సంపులోకి మళ్లించి శుద్ధి చేసేందుకు ఏస్టీపీ,ఈటిపీ ప్లాంట్ల ప్రతిపాదనలు తీసుకొచ్చినప్పటికీ వైటిడిఏ బిల్లుల చెల్లింపులు నొక్కేయడంతో ఆ పనులు మధ్యలోనే నిలిచిపోయి క్షేత్రస్థాయిలో ముక్కులు దద్దరిల్లేలా దుర్వాసనలు వెదజల్లుతుంది. మురికి నీరు నిరంతరం చేరుతున్న అండర్ గ్రౌండ్ మార్గంలోనే యావత్ ఆలయానికి జీవనాధారలైన మెయిన్ పవర్ సప్లై కేబుల్లు , హై-ప్రెజర్ గ్యాస్ పైప్ లైన్లు , సెంట్రల్ ఏసి సప్లై లైన్లో అక్కడున్నాయి. హై వోల్టేజ్ విద్యుత్ కేబులు గ్యాస్ పైపులు ఇలా మురికినీటిలో నిరంతరం తడిచి పోతుండడంపై సాంకేతిక అన్ని పనులు తీవ్ర విస్మయం భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం...

ఏ క్షణంలోనైనా షార్ట్ సర్క్యూట్ లేదా గ్యాస్ లీకేజీలు సంభవించి భారీ ప్రమాదం జరిగే ముప్పు పొంచి ఉంది.. ఏ ఒక్క సప్లై లైన్ ఆగిపోయిన ప్రధాన ఆలయంలో భక్తులకు ఊపిరాడదని విశ్లేషకులు మేధావులు హెచ్చ రిస్తున్నారు. ఈ ప్రమాదంపై దేవస్థానం అధికారులను విచారణ కోరగా..ఆ అసంపూర్ణ పనులతో మాకు సంబంధం లేదు.. అంతా వైటిడిఏనే చూసుకోవాలని చేతులెత్తేయడం వారి బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా మారింది. ఈ దైవ ద్రోహాన్ని చూసి తట్టుకోలేక కొండపై నిలబడిన ఒక సామాన్య భక్తుడు స్వామి నీ గర్భాలయం కింద మృత్యు కుహరం పెట్టారు స్వామి అంటూ..! మా ప్రాణాలు ఒక ముందే కాపాడు తండ్రి నీ ఉగ్రరూపం చూపించి ఈ అధికారుల కళ్ళు తెరిపించు అంటూ ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.

దెబ్బ తింటున్న ఆలయ పవిత్రత...

రానున్న వర్షాకాలంలో ఈ మురికి నీరు అంతా మెట్ల మార్గం ద్వారా కొండ కిందికి ప్రవహించి భక్తుల పవిత్రతను దెబ్బతీయటమే కాకుండా , అంతర్గత వ్యవస్థలను పూర్తిగా కూల్చేసే ప్రమాదం స్పష్టంగా కనబడుతుంది. ఈ నెల లోనే నూతనంగా రాబోతున్న పాలకమండలి సభ్యులు రాజకీయ ప్రాధాన్యతలు పక్కనపెట్టి ప్రమాదపు అంచున ఉన్న విద్యుత్ , గ్యాస్ , ఏసి అండర్ లైన్ల సమస్యపై తక్షణమే దృష్టి పెట్టాలి. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్ , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠినంగా స్పందించి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైటిడిఏ సివిల్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మురికినీరు అండర్ లైన్ల లోకి చేరకుండా యుద్ధ ప్రాతిపదికన శాశ్వత పరిష్కారం చూపాలని , అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు , రాజకీయ నాయకులు కూడా దీనిపై తక్షణమే అత్యవసర సమీక్ష జరపాలని యాదగిరిగుట్ట భక్త జనం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంది.

# టియుడబ్ల్యూజే యూనియన్ పోస్టర్ ఆవిష్కరణ...

**పటాన్‌చెరు, జూలై 7(ప్రజావాణి):**తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా మహాసభ ఈనెల 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు, రుమాండ్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కు సంబంధించిన పోస్టర్లను స్థానిక జర్నలిస్టుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డిలో జరిగే జిల్లా స్థాయి సమావేశాల్లో జిల్లా కమిటీలు నియమించనున్నారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే తీర్మానాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా అందరూ



కలిసి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మొదటిసారి సంగారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకబోతున్నామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న పాత్రికేయులు పాల్గొని.. జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నర్రా రామారావు,



సయ్యద్ సులేమాన్, కాశీపతి, పత్తి నరసింహ, ఏబీఎన్ యాదగిరి,బసవేశ్వర్, బాలు, శ్రీనివాసరెడ్డి, బీసీఎన్ శ్రీనివాస్, మాజీద్ అలీ, మడపటి శేఖర్, వివేక్, కోటేష్, శివాజీ, ప్రభాకర్ యాదవ్, సిద్దు, రాము, సంజీవ, రాజు, సలీం, విజయ్ కుమార్, బండి పురుషోత్తం, శంకర్, రాము,దశరత్, సంతోష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ దండోరా ఉద్యమం మాదిగల ఆత్మగౌరవాన్ని పెంచింది..

- కోదాడ హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..
- అమరుల త్యాగఫలమే వర్గీకరణ ఫలాలు..
- చింతాబాబు మాదిగ..

**కోదాడ, జూలై 07/ ప్రజావాణి** మాదిగ దండోరా ఉద్యమం మాదిగల యొక్క ఆత్మగౌరవాన్ని పెంచిందని ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతాబాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ హరిజనవాడలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతాబాబు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఎస్సీ ఏబీసీడీ



వర్గీకరణ సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని, వారి త్యాగఫలమే నేడు వర్గీకరణ ఫలాలను అందుకోవడం అని గుర్తుచేశారు. సమాజంలో మాదిగల పట్ల ప్రభుత్వాలు తీసుకునే ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టడంలో ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఆరోగ్యశ్రీ సమస్యలపై, దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు



ప్రశ్నించి, తిరగబడిన ఏకైక ఉద్యమం మాదిగ దండోరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కలకొండ ఆదినారాయణ, జిల్లా నాయకులు బొల్లెపోగు స్వామి, కందుకూరి నాగేశ్వరరావు, నారకట్ల ప్రసాద్, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, కందుల విజయ్, సోమపంగు శ్రీను, బొల్లెబోగు చంటి, చింతా వినయ్, కర్ల సతీష్, కుదుముల వినయ్, టైగర్ గోపి, నవీన్, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా గంజికుంట్ల వెంకన్నకు సత్కారం

- సీసీ కెమెరాలు, ఉచిత ఇంటర్నెట్ సేవలకు గుర్తింపు..
- ఖమ్మం కమిషనరేట్‌లో మెమెంటో ప్రదానం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజావేదిక ఎడిటర్ గంజిగుంట్ల వెంకన్నను మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మెమెంటోతో సత్కరించారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. చెన్నారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు భారీ విరాళం అందించడంతో పాటు, చెన్నారం గ్రామపంచాయతీతో పాటు కొత్తూరు, మండ్రాజూపల్లి తదితర గ్రామపంచాయతీలకు ఉచితంగా



ఇంటర్నెట్ సౌకర్యం కల్పించిన సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేసినట్లు గంజిగుంట్ల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పిలుపునకు స్పందించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండి సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో నూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్లలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు





**బెజ్జంకి, జూలై 7 (ప్రజావాణి)** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షులు సోమలింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆశయాలను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొంకటి రాజయ్య,గుగ్గిళ్ల శంకరయ్య, ప్రధాన కార్యదర్శి చిట్యాల మల్లేషం, కార్యదర్శి కండె మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేటలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో అభివృద్ధికి మరో అడుగు.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జులై 07**రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో మంగళవారం నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల



శ్రీధర్ బాబు మంజూరు చేసిన నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు,రైతులు,అలాగే రేణుక ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తుల రాకపోకలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని,మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని పేర్కొన్నారు. సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయితే ఆలయానికి చేరుకోవడం మరింత సులభతరం అవడంతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజలు,రైతులు,భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,రైతులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో 150 ఎకరాలు యూ ఎల్ సి భూమి రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయి

- మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిసిన
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మంగళ వారం నాడు రోజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి,ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌లో సుమారు 150 ఎకరాల యూఎల్‌సీ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీని వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమ సొంత ఆస్తులపై రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిశీలించి,రిజిస్ట్రేషన్లు పునఃప్రారంభమయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ మనూ చౌదరి,ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన మరియు ఆవిర్భావ వేడుకలు

**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం జూలై 07 :**కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ కొడిమ్యాల మండల శాఖ అధ్యక్షులు బండారి నరేష్ ఆధ్వర్యంలో 32వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బండారి నరేష్



ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొక్కెం శ్రీనివాస్, రాష్ట్ర దళిత సంఘాల నాయకులు కొత్తూరి కొత్తూరి స్వామి, మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీనివాస్, దుబ్బాక వరుణ్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, పులి వెంకటేష్ గౌడ్, బల్కం మలేష్ యాదవ్, పార్లపల్లి ప్రభుదాస్, కోలకాని సత్యం పార్లపల్లి భాస్కర్, గంగారాం, దుబ్బాక చందు, బాబు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ తిరుపతమ్మ దేవస్థానము నూతన ఈవో లీలా కుమార్ బాధ్యతలు





**పెనుగంచిప్రోలు జులై 7 మన ప్రజావాణి** ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన ఆలయ ఉప కమిషనర్ ఎఫ్ ఎ సి.గా అదనపు భాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ జీ.వి.డీ.ఎన్. లీలా కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ముందుగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈఓ.జంగం శ్రీనివాసరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ

● ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ



**ప్రజావాణి మిర్యాలగూడ జులై 7:** ఎమ్మార్పీఎస్ 34వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, ఆదేశానుసారం ఈరోజు మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించి ఎంతోమందికి ఎన్నో కుల సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు ఏబిసిడి వర్గీకరణ కోసం అశువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు తెలియజేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూక పంగు కాశయ్య మాదిగ, కోర్ కమిటీ సభ్యులు కందుల పెద్ద సైదులు మాదిగ, జిల్లా నాయకులు బలుగూరి పౌలు, బొజ్జ హనోకు, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పుల్లెంలో ఏడుకొండలు, వేములపల్లి మండల అధ్యక్షులు వల్లపు దాసు కిరణ్, తుంగపాడు మాజీ సర్పంచ్ మచ్చ వెంకన్న, కొండేటి మధు, ఏర్పుల వెంకన్న, పాలడుగు క్రాంతి, వస్కుల వెంకన్న, కండి, స్వామి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ లోఎస్ ఐ ఆర్ ప్రక్రియ లోపాలను సరిచేయాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్కాజ్గిరి కార్పొరేషన్, కీసర సర్కిల్ పరిధిలోని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లోని లోపాలను సరి చేయవలసినదిగా డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందించినట్లు బి జే పి రాష్ట్ర నాయకురాలు మహిళా శక్తి మై వాయిస్ అధ్యక్షురాలు ఎన్ హైమా రెడ్డి చెప్పారు బి ఎల్ ఓ లు సరైన సమయానికి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ను అందించకపోవడం ఓటర్లకు ఉన్నటువంటి సందేహాల నివృత్తిని తీర్చకపోవటము. ఓటర్లకు తగు రీతిలో స్పందించకపోవడం,ఎస్ఐఆర్ ఫార ములను ఇంకా డివిజన్లలో ఓటర్లకు అందించక పోవడం. గ్రామాలలో ఒక దగ్గర కూర్చుని ఓటర్లను పిలిపించుకొని ఎస్ ఐ ఆర్ ఫామ్స్ అందించటం తెలుపబడినటువంటి సమస్యలను పరిష్కరించి బి ఎల్ ఓ లను తక్షణమే ఓటర్లకు అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకొని ఓటర్లలో ఉన్నటువంటి అభద్రతాభావాన్ని నివృత్తి చేయవలసిందిగా కోరుకుంటూ కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎన్.హైమారెడ్డి బిజెపి రాష్ట్ర నాయకురాలు మరియు వ్యవస్థాపక అధ్యక్షురాలు మహిళా శక్తి మై వాయిస్ సంఘం, రమేష్ అంబటి ట్రెజరర్ మహిళా శక్తి మహిళా సంఘం, ఆంజనేయులు ముదిరాజ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.మీ... ఎన్ హైమారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షురాలు, మహిళా శక్తి మై వాయిస్ సంఘం బిజెపి రాష్ట్ర నాయకురాలు

# దుబ్బాకకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు...




రూ.200 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు. దుబ్బాక నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి, వాటి ఏర్పాటుకు రూ.200 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ నిర్ణయం దుబ్బాక నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే, దుబ్బాక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి దుబ్బాక ప్రజల తరఫున మరోసారి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీ సౌకర్యలా కమిటీ సభ్యులు

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సౌకర్యాల కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ శాసనసభలో ఏర్పాటు చేసిన సౌకర్యాల కమిటీ (Committee on Amenities) సభ్యుడిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపికయ్యారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ అధ్యక్షతన పనిచేసే ఈ కమిటీలో శాసనసభ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, శాసన మండలి నుంచి సభ్యులు చోటు దక్కించుకున్నారు. ఇందులో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి సభ్యునిగా అవకాశం లభించడం ఉప్పల్ నియోజకవర్గానికి గర్వకారణంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.కమిటీ సభ్యుడిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాసనసభ కార్యకలాపాలకు, ప్రజా ప్రయోజనాలకు తోడ్పాటునందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇంకా ఈ కమిటీ లో ఎమ్ ఎల్ ఏ లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మేడిపల్లి సత్యం, టి ప్రకాష్ గౌడ్, మహమ్మద్ ముబీన్,ధనపాల్ సత్యనారాయణ, ముఠా గోపాల్ ఉన్నారు

# జాన్సన్ బుక్స్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో బోధనబోధనే తర అంశంపై అవగాహన.



**బంగారుపాళ్యం జూలై 7 ప్రజావాణి:** బంగారుపాళ్యం మండలంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జాన్సన్ బుక్స్ పబ్లికేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు, బోధన బోధ నేతర అంశంపై అవగాహన కలుగజేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాన్సన్ బుక్స్ పబ్లికేషన్ మరియు పాఠశాల కరస్పాండెంట్ రవితేజ ప్రధానోపాధ్యాయులు హిమగిరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం

● జెండావిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 07** దామరాచర్ల మండలం వాడపల్లి గ్రామం లో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం జెండావిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవంతో పాటు అనేక కుల ఉద్యమాలకు పురుడు పోసిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడీ అనే గ్రామంలో ఏర్పడి నేటికి సరిగ్గా 32 సంవత్సరాలు.రాజ్యాంగ పలాలు ప్రాథమిక హక్కులు షెడ్యూల్ కులాలకు కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లో ఉన్న అన్ని ఉపకులాలకు సమాన పంపిణీ జనాభా నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం జరగాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని చేసిన పోరాటం విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు దామరాచర్ల మండలం వాడపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వాడపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం అందాలని సామాజిక న్యాయమైన ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్లను వర్గీకరించాలని గత 30 సంవత్సరాలుగా భారతదేశ చరిత్రలోనే ఈ తెలుగు నేల మీద అనేక బలమైన ప్రజా ఉద్యమాలు మిలిటెంట్ పోరాటాల నిర్వహించి ప్రజలు ప్రజా స్వామిక వాదులు అందరి మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సాధించు కోవడం జరిగిందని తెలిపారు ఈ ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మరియు సమాజంలో అన్ని వర్గాలైన వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ల కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల కోసం చేసిన ఉద్యమ పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డుగా మారిందని ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచారక నిరోధక చట్టం తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేసి సాధించింది కేవలం మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనని తెలిపారు. ఇక భవిష్యత్తు లో సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో ప్రజలు ప్రజాస్థానిక వాదులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం దామరాచర్ల మండలం తేట్టేకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి చామంతి వసంత్ ను ఎమ్మర్పియస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మర్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందల శేంభయ్య మాదిగ గ్రామశాఖ అధ్యక్షులు వట్టేపు మధు మాదిగ అల్లంపల్లి వసంత్ మాదిగ కలకొండ హరీష్ మాదిగ సర్పంచ్.సుధాకర్ మాదిగ జయరాజ్ మాదిగ లు పాల్గొన్నరు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకం గా, నిష్పాక్షికంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధిర పట్టణంతో పాటు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న విధానం, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న తీరు, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు కాలనీలు, నివాస ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారాలపై వారికి ఉన్న సందేహాలు, అపోహలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఉద్దేశ్యం, ఫారాల ప్రాముఖ్యత, సకాలంలో వివరాలు అందజేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితానే మూలాధారం అని, అందులో ప్రతి ఓటరు వివరాలు తప్పుల్లేకుండా నమోదు కావడం అత్యంత కీలకమని ఆయన అన్నారు.ప్రతి నమోదు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, పూర్తి చేసిన ఫారాలను నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి డిజిటైజేషన్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరూ మిగిలిపోకుండా ప్రతి కుటుంబాన్ని చేరుకోవాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని, తప్పుడు ప్రచారం లేదా అపోహలకు ఆస్కారం లేకుండా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఓటర్లలో విశ్వాసం పెంపొందించడం,ఎన్నికల ప్రక్రియపై స్పష్టత కల్పించడం బీఎల్ఓల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు తన వ్యక్తిగత వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా సంబంధిత బీఎల్ఓలకు అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.పారదర్శకమైన, విశ్వసనీయమైన,తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకు గా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని ఆయన కోరారు. అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే నాణ్యమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్,మధిర మండల తహసీల్దార్ రాంబాబు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, మధిర మున్సిపల్ కమిషనర్,సూపర్వైజర్లు,బూత్‌స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది....!

● ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ తెలిపారు.ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ యాక్ట్ నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ. శరత్ మాట్లాడుతూ, ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగనంగా వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో 34వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో

● ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ అరుణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో



**జమ్మికుంట జులై 7 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో 34వ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారుఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్అరుణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారువేడుకల్లో భాగంగా ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పుణ్యాహవాచనం నవగ్రహ పూజ నవగ్రహ హవనం ప్రత్యేక అర్చనలుఅభిషేకాలు నిర్వహించారు అనంతరం శ్రీ భక్తాంజనేయ స్వామివారికి విశేష అలంకరణ చేసి మహామంగళహారతి సమర్పించారుఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయిందిఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఆలయం కీలక పాత్ర పోషిస్తోందన్నారుపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నప్రసాదం పంపిణీ చేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు యువకులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలతో సుందరంగా అలంకరించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.మొత్తంగా 34వ వార్షికోత్సవ వేడుకలు భక్తి ఆధ్యాత్మికత సంప్రదాయ వైభవానికి ప్రతీకగా ఘనంగా జరిగాయి తదితరులు పాల్గొన్నారు

# పత్తిపాక గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజావాణి శాయంపేట:**మండలంలోని పత్తిపాక గ్రామంలో మాదిగల హక్కుల కోసం ఏర్పడిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మరియు గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పోతుగంటి సాంబరాజు జెండా ఆవిష్కరించారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ తుడుంరాజు హాజరై కొబ్బరికాయ కొట్టి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక సందర్భంగా మహిళా నాయకురాలు కోడూరి రాధా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తుడుం రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం లో జులై 7, 1994 న మంద కృష్ణ మాదిగ చే స్థాపింపబడిన సామాజిక రాజకీయ ఉద్యమం నేడు 32 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మాదిగల ఆత్మగౌరవ పోరాటంలో ఎమ్మార్పీఎస్ పాత్ర కీలకమని కొనియాడారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గజ్జి రాజు, గజ్జి రమేష్, పోతుగంటి ప్రమీల సారయ్య, బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్, మైలారం మాజీ సర్పంచ్ మస్కి సదయ్య, తుడుం రవీందర్ ,బల్గూరి రాజు, తుడుం కుమారస్వామి, కత్తి మొగిలి, నక్కరాజు, తుడుం ప్రభాకర్, తుడుం మోహన్ బాబు, పరకాల వెంకటేష్, పరకాల తిరుపతి, గజ్జి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి కన్నుమూత...

● ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 07**భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజు కన్నుమూశారు. 1978 , 1983లో రెండు కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన 300 ఎకరాల భూమిని భూదానోద్యమానికి దానం చేసి 'భూదానశీలి'గా పేరు పొందారు. ఆయన మరణంతో కుటుంబ సభ్యులు , అనుచరులు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. ఆయన పార్థివ దేహాన్ని హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో ఉంచగా,అంత్యక్రియలు బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామంలో జరగనున్నాయి.



కాంగ్రెస్ పార్టీతో అనుబంధం...

రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న కొమ్మిడి నర్సింహారెడ్డి 1978 , 1983 లలో కాంగ్రెస్ పార్టీ తరపున వరుసగా రెండుసార్లు భువనగిరి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) గా ఎన్నికయ్యారు. పదవిలో ఉన్న లేకపోయినా ప్రజల పక్షానే నిలబడి పోరాటాలు చేయడం ఆయన నైజాం. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాను పీడించిన ప్రధాన మహమ్మారి 'ఫ్లోరైడ్' సమస్యపై ఆయన అసెంబ్లీలో గళమెత్తారు. ఫ్లోరైడ్ బాధితులకు న్యాయం జరగాలని , ఆ ప్రాంత ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలని క్షేత్రస్థాయి నుంచి అసెంబ్లీ వరకు ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ చరిత్రలో గుర్తుండిపోతాయి. 300 ఎకరాల భూ దానం...మాటల్లోనే కాకుండా చేతల్లోనూ మానోత్వాన్ని చాటుకున్న అరుదైన నాయకుడుగా నర్సింహారెడ్డి పేదరికం పై పోరాటంలో భాగంగా నా సొంత ఆస్తి అయిన దాదాపు 300 ఎకరాల భూమిని నిరు పేదలకు దానం చేసి వారి జీవితాలలో వెలుగు నింపారు. నేటి తరం రాజకీయాలకు ఆయన జీవితం ఒక ఆదర్శప్రాయమైన పాఠం. అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం మన జిల్లా దురదృష్టకరం. కొమ్మిడి నర్సింహారెడ్డి ఆశయాలను సాధిద్దాం ఆయన అడుగుజాడల్లో నేటి రాజకీయ నాయకులు సైతం నడవాలని ఆశిద్దాం

# కెసిఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలి

● మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

● తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 7 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఈరోజు చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సభ్యుల స్నేహితులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఈరోజు కుటుంబ సభ్యుల సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే మహాభాగ్యం లభించిందని ,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మరి ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి ఉండాలంటే కెసిఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలేలి, తిరుమల వెంకటేశ్వర స్వామివారిని మనసు పూర్తిగా కోరినట్టు తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బి.బాల వాణి,ఎమ్ అవినాష్, హర్ష ఆర్య,బి.సాయి ప్రణవ ఉన్నారు.



# స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం:

● ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 7:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్స్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా బీఆర్ఎస్ నాయకులు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల అంశంపై రైతులు, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనాల కోసం కాకుండా స్వార్థ, కుటుంబ ప్రయోజనాల కోసమే నిర్మించబడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గురుత్వాకర్షణ ద్వారా నీరు చేరేలా ప్రణాళిక రూపొందించారని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ వ్యయంతో నీటిని కింది నుంచి పైకి ఎత్తిపోసే విధానంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందని అన్నారు. ప్రాజెక్టు ద్వారా ప్రతి ఏడాది 180 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తామని చెప్పినప్పటికీ, ఐదేళ్లలో కేవలం 74.5 టీఎంసీల నీటినే ఎల్లంపల్లికి తరలించారని పేర్కొన్నారు. ఎల్లంపల్లిలోని నిల్వలను కలిపినా మొత్తం 114 టీఎంసీల నీరే అందిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును "తెలంగాణ మానసపుత్రిక", "ప్రపంచంలో ఎనిమిదో వింత"గా ప్రచారం చేస్తూ ప్రజలను ప్రత్యేక బస్సుల్లో తీసుకెళ్లి చూపించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, వరద కాలువల ద్వారా రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించడంతో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 83





లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని తెలిపారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హయాంలో వరద కాలువలకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి వాటిని పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములను నింపేలా చర్యలు చేపట్టారని చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వరద కాలువల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు వెచ్చించిందని, 182 కిలోమీటర్ల మేర కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి మిగిలిన పనులు పూర్తి చేయాలని కోరారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఎండాకాలంలో ప్రారంభించిన ప్రాజెక్టులు వర్షాకాలంలోనే కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు, హుస్సేన్మియా వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు ఇందుకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలను ప్రశ్నించిన అప్పటి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ అడ్డుకుందని ఆరోపించారు. కాళేశ్వరం ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు సాగునీరు అందించలేదని అన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, పులిచింతల, మిడ్ మానేరు, లోయర్ మానేరు తదితర ప్రధాన ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడి నేటికీ పటిష్ఠంగా ఉన్నాయని పేర్కొన్నారు. అబద్ధపు ప్రచారాలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. హరీశ్‌రావు కాళేశ్వరం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని చెప్పినా, ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నుగిల్లా మల్లయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మళ్ళారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మోలుమూరి కమల్ మంథని నర్సింగ్ జగదీశ్ క్రాంతి గొపగాని సారయ్య మస్రత్ ఈర్ల స్వరూప వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంగునూరు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాగుల కృష్ణ

● దళితులను ఏకం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: రాగుల కృష్ణ



**నంగునూరు, జూలై 7 :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాగుల కృష్ణను ఏకగ్రీవంగా నియమించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్ణాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి సంయుక్తంగా రాగుల కృష్ణకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్ణాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు,దళితులు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోం దన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీ పాలనకు అనుకూలంగా ఉంటాయన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శిస్తూ, దళితులను కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిపి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాగుల కృష్ణ మాట్లాడుతూ...కాంగ్రెస్ పాలనలోనే దళితులకు సముచిత గౌరవం, న్యాయం లభించిందన్నారు. మండలంలోని దళితులను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్ణాకర్, ముత్యాల యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉప అధ్యక్షుడు రాగుల కనకయ్యతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారమే లక్ష్యంగా ఏబిఏపి

● అన్నపూర్ణ కాలని బ్రాంచ్ నిర్మాణం.

**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి జులై 07**అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఏబిఏపి అన్నపూర్ణ కాలనీ నూతన బ్రాంచ్ కమిటీ సమావేశం సోమవారం రాత్రి అన్నపూర్ణ కాలనిలో వీరప్పన్ గురుస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి పాల్గొన్నారు. ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి హారతి తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి శరణు ఘోష పలికారు. అనంతరం అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఏబిఏపి అన్నపూర్ణ కాలని నూతన బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయ్యప్ప స్వామి ధర్మ ప్రచారాన్ని, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈనూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి తెలిపారు. ఈ సమావేశంలో సర్వసభ్యుల సమక్షంలో నూతన బ్రాంచ్ కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడీగా వేదాంతం శేషు కుమార్,వీరప్పన్ గురు స్వామి,ఉపాధ్యక్షుడిగా బంధారపు ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా లోతుగెడ్డ వెంకట్ రావు గురుస్వామి, సంయుక్త కార్యదర్శిగా చేరాల శ్రీనివాస్ దీక్షిత్ గురుస్వామి, కోశాధికారిగా





పూసల శ్రీనివాస్,వాలంటీర్ కెప్టెన్ గా రామటెంకి వెంకట సంతోష్, సెంట్రల్ ఎలక్టోరల్ సభ్యులుగా ముక్కెర సంతోష్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల నవీన్,నిమ్మల సమ్మయ్య,కమలాపురం నాగరాజు, మొలుగూరి ప్రవీణ్ కుమార్,దేవనూరి రాజ్ కుమార్,ముస్కుల వెంకన్న, సుబ్రమణ్య రఘుపతి, అనసూయ మాత లను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వేదాంతం శేషుకుమార్ గురుస్వామి మాట్లాడుతూ... అన్నపూర్ణ కాలనీ పరిధిలోనే కాకుండ పెదపల్లి జిల్లాలో అయ్యప్ప ధర్మ ప్రచారంతో పాటు,సామాజిక సేవా కార్యక్రమాలు,భజనలు,పడి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి,ఏబిఏపి ని జిల్లాలో మరింత బలపరచడానికి కమిటీ సభ్యులందరి సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ప్రచార కమిటీ ప్రతినిధులు మారీడు మురళి కృష్ణ గురుస్వామి, బోల్గం రవీందర్ గౌడ్ గురుస్వామితో పాటు స్థానిక స్వాములు,కాలనీ పెద్దలు మందల బక్కిరెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా నూతన బ్రాంచ్ కమిటీ సభ్యులచేత శ్రీఅయ్యప్ప స్వామి సాక్షిగా జనగామ తిరుపతి ప్రమాణ స్వీకారం చేపించి బాధ్యతలు అప్పగించారు.

# వ్యవసాయ పంటల సాగు సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలి

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట జూలై 7 (ప్రజావాణి)** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో వ్యవసాయ సాగు సీజన్ ప్రారంభమైన సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతులకు సూచించారు. ప్రభుత్వం అనుమతి పొందిన ఎరువుల దుకాణాల్లోనే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని తప్పనిసరిగా కొనుగోలు చేసిన రసీదు బిల్లును భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారుఎరువుల దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల జాబితా స్పష్టంగా ప్రదర్శించాలని తగిన నిల్వలను ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు వ్యవసాయ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండి తగు సలహాలు సూచనలు అందించాలని కోరారు. రైతులు, వ్యాపారులు పరస్పర సహకారంతో వ్యవసాయ సీజన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# సర్ సర్వే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: పంచాయతీ కార్యదర్శి




నంగునూరు, జూలై 7 : నంగునూరు గ్రామ ప్రజలు ప్రభుత్వం చేపట్టిన సర్ సర్వే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి నీతిష్, జీపీవో దేవరాజు కోరారు. సర్వేకు సంబంధించిన ఏవైనా సందేహాలు, వివరాల సవరణలు లేదా ఇతర సమస్యలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు, బీఎల్‌వోలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సీఏలు పాల్గొన్నారు.

# రెండవ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 6: శాతవాహన యూనివర్సిటీ సోమవారం ప్రకటించిన రెండవ సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బీటీబీసీ విభాగానికి చెందిన పూదరి దుర్గ భవాని 9.48 ఎస్‌జీపీఏతో ప్రథమ స్థానం సాధించగా, బాతుల సుస్మిత 9.28, ఠాకూర్ స్నేహిత 8.96, ముత్యాల సౌమ్య 8.96, పంబాల అనుష 8.92 ఎస్‌జీపీఏలు సాధించారు. ఎంఎస్‌టీసీఎస్ విభాగానికి చెందిన పుట్ట అక్షయ 9.12, పుట్ట అశ్విత 9.08 ఎస్‌జీపీఏలు సాధించి ప్రతిభ చాటారు. అలాగే, కళాశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు 8.0కు పైగా ఎస్‌జీపీఏ సాధించడం విశేషం. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే కృషితో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందిస్తూ వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్ పి.హరిప్రసాద్ ను సన్మానించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున







జమ్మికుంట జూలై 7 (ప్రజావాణి) జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంను సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్ పి. హరిప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కార్యక్రమం లోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి కౌన్సిలర్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది తదితరులు పాల్గొన్నారు

# వీర్నపల్లి మండల ప్రజలకు సీతాళ్లభవాని పండుగ శుభాకాంక్షలు

- మండల ప్రజలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలి
- భూక్య సంతోష్ నాయక్









వీర్నపల్లి జూలై 7 ప్రజావాణి: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలానికి కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు గా ఎన్నికైనా భూక్య సంతోష్ నాయక్ సీత్లభవాని పండుగ సందర్భంగా మండల గిరిజన ప్రజలకు గిరిజన ప్రజాప్రతినిధులకు ఉద్యోగులకు మహిళలకు చిన్నపెద్దలకు మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో మండలంలో విస్తరమైన వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని అన్నారు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

# శివంపేట శివారులో ప్రభుత్వ భూమి కబ్జా?

- న్యూ హున్నాపూర్ పరిధిలో సర్వే నంబర్ 24 పై అక్రమ ఆక్రమణల ఆరోపణలు.







ప్రజావాణి, పుల్కల్ జూలై 7: సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం న్యూ హున్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శివంపేట శివారులో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 24లోని ప్రభుత్వ భూమిపై కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతూ ఫెన్సింగ్‌లు, నిర్మాణాలకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. విషయం సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారని, ఆక్రమణలను అడ్డుకునే చర్యలు మాత్రం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే నంబర్ 24లోని భూమిపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలు నిజమైతే వెంటనే తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నా ఇంటి స్థలాన్ని కబ్జా చేశారు :

– లస్కరి శాంతకుమారి బాధితురాలు

కులాంతర వివాహం చేసుకున్న తనకు 2008లో అప్పటి విద్యా శాఖ మంత్రి, ప్రస్తుత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా శివంపేట శివారు సర్వేనెంబర్ 24 ప్రభుత్వ భూమిలో 0.3 మూడు సెంట్లు ఇచ్చారు. అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ నా ఇంటి స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా వద్దే రాములు, దుర్గమ్మ ఇల్లు నిర్మించారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి సరి పెట్టారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విముక్తి చేసి న్యాయం చేయాలన్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం :

నామాల కృష్ణ తహసీల్దార్ చౌటకూర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూమి కబ్జా చేయడం నేరం. కబ్జా చేసిన వ్యక్తులు ఎంతటి వారైన సరే వదిలే ప్రసక్తే లేదన్నారు. కబ్జా చేసిన వ్యక్తుల పై చట్టపరమైన శిక్షపడేలా చూస్తాం.

# నిజాలను పక్కనపెట్టి బురదజల్లడం సరికాదు:

- ముంజంపల్లి లింగమూర్తి




ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూలై 07 నా భూమిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారం అధికారిక సర్వే అనంతరమే పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు అయింది ఎలిగేడు మండలం ఎలిగేడు గ్రామ సర్వే నంబర్ 226లో తన భూమికి సంబంధించి వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ముంజంపల్లి లింగమూర్తి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి, అన్ని నిబంధనలు పాటించిన తర్వాతే తనకు పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేశారని తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనపై మరియు రెవెన్యూ అధికారులపై సింగిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ముంజంపల్లి లింగమూర్తి, ముంజంపల్లి సదయ్య మాట్లాడుతూ, 2015లో చట్టబద్ధమైన పత్రాలతో కొనుగోలు చేసిన భూమిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో రైతుబంధు పథకంలో తన పేరు తొలగించినప్పుడు జిల్లా కలెక్టర్ జోక్యంతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి తన హక్కులను పునరుద్ధరించారని గుర్తు చేశారు. సర్వే నంబర్ 226లో తనకు సంబంధించిన 18 గుంటల భూమి విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తన పేరును అధికారిక రికార్డుల్లో నమోదు చేశారని వివరించారు. గతంలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సర్వే నిర్వహించి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరమే రికార్డులను పునరుద్ధరించారని తెలిపారు. సింగిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించిన అసలు భూమి విస్తీర్ణం 8 ఎకరాల 35 గుంటలు మాత్రమేనని, అయితే రిజిస్ట్రేషన్ పత్రాల్లో దానిని 9 ఎకరాల 10 గుంటలుగా చూపిస్తున్నారని లింగమూర్తి పేర్కొన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ఆర్‌అండ్‌బీ శాఖకు వారి భూమి నుంచి 15 గుంటలు వెళ్లినప్పటికీ, దానికి సంబంధించిన ప్రయోజనాలు పొందుతూ ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తన వాదనకు సంబంధించిన అన్ని ఆధారాలు, పత్రాలను ఇప్పటికే సంబంధిత అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను పక్కనపెట్టి తన ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పారదర్శకంగా నిర్వహించిన అధికారిక సర్వే ఫలితాలతో తన భూమిపై ఉన్న చట్టబద్ధ హక్కు నిరూపితమైందని ముంజంపల్లి లింగమూర్తి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బూత్కూరి రాజమల్లు, కవ్వంపల్లి శ్రీనివాస్, ముంజంపల్లి మల్లేష్, ముంజంపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పనికి వెళ్లిన రైతు... ప్రాణాలతో తిరిగి రాలేదు

- విద్యుత్ ఘాతంతో రైతు మృతి
- ముత్తారం మండలంలో విషాద ఘటన..
- కన్నీరుమున్నీరైన కుటుంబం



మంథని నియోజకవర్గం ప్రతినిధి, జూలై 7, ప్రజావాణి: ఉదయం ఇంటి నుంచి పొలం పనుల కోసం బయలుదేరిన రైతు సాయంత్రానికి క్షేమంగా తిరిగి వస్తాడని ఎదురుచూసిన కుటుంబానికి చివరికి ఆయన మృతదేహమే చేరింది. విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన ఈ విషాద ఘటన ముత్తారం మండలంలోని పారుపల్లి సమీపంలో మంగళవారం చోటుచేసుకుని గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

ఏం జరిగింది..?

స్థానికుల కథనం ప్రకారం..

ముత్తారం గ్రామానికి చెందిన రైతు మారం వెంకట్ రెడ్డి (45) తన వ్యవసాయ భూమిలో ఉన్న మోటార్ పనుల చూసేందుకు వెళ్లాడు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసినట్లు భావించి అక్కడి నుంచి దిగుతుండగా అనూహ్యంగా విద్యుత్ ప్రవాహానికి గురయ్యాడు. తీవ్ర విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం అందుకున్న స్థానికులు చేరుకునేలోపే ఆయన మృతి చెందినట్లు తెలిసింది.

ఆధారం కోల్పోయిన కుటుంబం

వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వెంకట్ రెడ్డి అకాల మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్య, పిల్లలు ఆధారాన్ని కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామమంతా శోకసంద్రంగా మారింది.

భద్రతపై చర్యలు తీసుకోవాలి

వ్యవసాయ విద్యుత్ పరికరాల వద్ద పనిచేసే రైతుల భద్రత కోసం విద్యుత్ శాఖ మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్ల నిర్వహణ సమయంలో ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# మహనీయుల విగ్రహావిష్కరణలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం...

- హాజరైన శాసనమండలి చైర్మన్..రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 07 యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్, ఇబ్రహీం పట్నం మాజీ ఎమ్మెల్యే కక్లం పాపిరెడ్డి గార్ల విగ్రహావిష్కరణ కార్య క్రమంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు .అనంతరం మహనీయుల విగ్రహాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్, కక్లం పాపిరెడ్డి వంటి మహనీయులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆశయాలు ,విలువలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, అభిమానులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు మర్డర్ కేసులో సంచలన తీర్పు

- నిందితుడికి రెండు హత్య కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష(జీవిత ఖైదీ )
- నేరం చేస్తే చట్టం నుండి ఎవ్వరు తప్పించుకోలేరు.
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ గితే.

**ప్రజావాణి,రాజన్న సిరిసిల్ల**రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంచలనం సృష్టించిన రెండు వేర్వేరు హత్య కేసుల్లో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు హత్య కేసుల్లో నిందితుడు వంగా సందీప్ రెడ్డికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.ఈ రెండు కేసులు భూ వివాదాల నేపథ్యంలో చోటుచేసుకున్నాయి. 2018లో కొత్తపల్లి గ్రామానికి చెందిన బీనబోయిన దేవయ్యను కుటుంబ వేడుకలో కత్తితో దాడి చేసి హత్య చేయగా, 2022లో కామారెడ్డి జిల్లాకు చెందిన మన్నె నరసింహులును గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. రెండు ఘటనలలోనూ గంభీరావుపేట పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో పటిష్ఠమైన ఆధారాలతో చార్జిషీట్లు దాఖలు చేశారు.విచారణ సందర్భంగా పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ బృందం, పబ్లిక్ ప్రాసిక్యూషన్ సమన్వయంతో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టడంతో పాటు శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను కోర్టు ముందు సమర్పించారు. అన్ని ఆధారాలను



పరిశీలించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడికి రెండు కేసుల్లోనూ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.... "నేరం చేసిన ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరు. సమర్థవంతమైన దర్యాప్తు, బలమైన సాక్ష్యాధారాలు, సమన్వయంతో కూడిన న్యాయపరమైన చర్యల ద్వారా నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు కట్టుబడి ఉంటారు. నేరస్థులకు శిక్ష పడటం సమాజంలో చట్టంపై విశ్వాసాన్ని పెంచడంతో పాటు నేరాల నియంత్రణకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.ఈ కేసుల్లో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన



అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి, అప్పటి ప్రస్తుత సీఐలు, ఎస్ఐలు, కోర్టు మానిటరింగ్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కార్మికుల సమస్యల పరిష్కారామే మా ప్రధాన లక్ష్యం



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి జూలై 8.**కార్మికుల పక్షాన పోరాటం చేయడమే తమ ప్రథమ ధ్యేయమని భారతీయ జనతా పార్టీ కార్మిక శాఖ తెలంగాణ జాయింట్ కన్వీనర్ బద్రి దేవేందర్ పటేల్ అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పదవి అప్పగించిన అందే శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోమ్ మినిస్టర్ బండి సంజయ్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డిలకు ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యపై పోరాటం చేయడమే తమ బాధ్యత అని అన్నారు.అలాగే సింగరేణి అధికారులు తమ సమస్యల కోసం సమ్మె చేయడం జరుగుతుందని వారి సమ్మెకు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ మరింత బలోపేతం చేయడమే తమ ధ్యేయమని అన్నారు.ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా వారికి అండగా నిలుస్తానని అన్నారు.గతంలో తాను పెద్దపల్లి జిల్లా భారతీయ యువమోర్చా అధ్యక్షునిగా కొనసాగి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని అన్నారు.అలాగే ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. ఏదైనా కార్మికునికి అన్యాయం జరిగినచో వారికి అండగా ఉండి న్యాయం జరిగే వరకు తన వంతుగా పోరాటం చేసి అతనికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ఉంటానని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అదనపు కలెక్టర్ సమీక్ష...

- ఇళ్ల పనులు త్వరగా పూర్తయ్యేలా చొరవ చూపాలి.
- ఎరువుల దుకాణాలపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
- రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు విక్రయించాలి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07**ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మంగళవారం రోజు బొమ్మల రామారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ...ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ ఈజీఎస్) కింద పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించి , నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి , ఉపాధి కల్పన , పనుల నాణ్యత , ప్రజలకు కలిగే ప్రయోజనాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ఆలస్యం చేయకుండా వేగ వంతంగా పూర్తి చేసి , పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వ వద్దని స్పష్టం చేశారు. మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా



అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రామలింగంపల్లి , తుమ్మకుంట గ్రామాలను సందర్శించారు రికార్డుల నిర్వహణ , పారిశుధ్యం మీద ప్రత్యేక దృష్టి సారించాలి అని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. అనంతరం బొమ్మలరామారం మండలం చికటిమామిడి గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా యూరియా ఎరువు నిల్వలు , సరఫరా , పంపిణీ విధానం , రైతులకు అందుబాటు వంటి అంశాలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు




విక్రయించాలని , ఎలాంటి అక్రమ నిల్వలు లేదా కృత్రిమ కొరత సృష్టించరాదని దుకాణ నిర్వాహకులకు ఆదేశించారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచు కొని రైతులకు అవసరమైన యూరియా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో డి. శ్యామల , మండల పంచాయతీ అధికారి శ్రీమాలిని , వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ఆర్మూర్ టౌన్, జూలై 07(మన సమగ్ర ప్రజావాణి):** 'మన కాలనీ--మన భద్రత--మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నరేంద్ర ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ట్రాఫిక్ నిబంధనలు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణ,



సీసీ కెమెరాల వినియోగం, ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ సూచించారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల

**ఆర్మూర్ టౌన్ జూలై 7 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ మండల పరిధిలోని ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల 1:3 నిష్పత్తిలో తాత్కాలిక ఎంపిక జాబితా సంబంధిత పాఠశాలల్లో ప్రకటించబడింది. తాత్కాలిక ఎంపిక జాబితాలో తమ వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయాన్ని సంప్రదించి తమ అభ్యంతరాలను తెలియజేయాలని అధికారులు సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఎంపిక జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# యు ఎస్ ఎఫ్ ఐ. జిల్లా అధ్యక్షుడు జగన్

- మెదక్ జిల్లా కలెక్టర్ తక్షణమే సంక్షేమ హాస్టళ్ల ను పర్యవేక్షణ చేయలి
- మెదక్ జిల్లాలో. విద్యార్థుల గోస వినేదెవరు

**మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి. జూలై 7.**మెదక్ జిల్లాలో బీసీ, ఎస్సీ,ఎస్టీ జిల్లా వేల్పర్స్ కుర్చీలకే పరిమితం యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ జిల్లాలో హాస్టల్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా చాలా సమస్యలతో పరిమితమవుతున్నాయని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన పది రోజుల పాటు అన్నీ హాస్టలను పర్యవేక్షణ చేయడం జరిగిందని ఇంటర్ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు తెలుసుకొని జగన్ మాట్లాడుతూ..... బీసీ హాస్టళ్ల పరిస్థితి దారుణంగా ఉందని వంద మంది వుంటే మూడు బాత్రుమ్స్ మాత్రమే వాడే పరిస్థితి ఉందని ఆయన అన్నారు ఎస్సీ




ఎస్టీ హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఉదయం రాగిజావ కూడా పెట్టడం లేదని ఆయన మండిపడ్డారు విపరీతమైన దోమలు కరుస్తున్న వార్డెన్లు పట్టించుకోవడంలేదని ఇప్పటివరకు కూడా దోమతెరలు లేనటువంటి హాస్టళ్ళు ఉన్నాయని ఆయన అన్నారు అపరిశుభ్రంగా హాస్టల్లో వెలబోతున్నాయని ఇంత జరుగుతున్న జిల్లా వేల్పల్స్ మాత్రం కుర్చీలకే పరిమితం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం




చేశారు కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి గురుకులాల్లో నీళ్ల చారుతో సరిపెడుతున్నారని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భోజనం అమలు చేయాలని తక్షణమే కలెక్టర్ మేడమ్ అన్నీ హాస్టళ్లను సుడిగాలి పర్యటన గా చేసి సమస్యలు పరిష్కరం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ మెదక్ నగర కార్యదర్శి చరణ్ నాయకులు రాజు, అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఆశా కార్యకర్తలకు పిఆర్సి అమలుచేయాలి



**గరిడేపల్లి ప్రజావాణి జులై 7 :**ఆశా వర్కర్లకు పిఆర్సి వర్తింపచేయాలి అని సిఐటియు డిమాండ్ ఈరోజు మండల కేంద్రంలో ఆశా వర్కర్ల జనరల్ బాడీ జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల తోటి ఎస్ డి సి సర్వే చేయించి ఎన్ని రోజులైనప్పటికీ ఆ సర్వే కి సంబంధించిన బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు పల్స్ పోలియో చేసిన కూడా ఇంకా కొన్ని పెండింగులు ఉన్నాయని ఆల్ బెండజల్ వేసిన పెండింగులు కూడా ఇవ్వలేదని అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశలను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కరోనా టైంలో ప్రాణాలు లెక్క చేయకుం డా పనిచేసిన ఆశలు దేవుళ్ళతో సమానమని అప్పుడు చెప్పి ఇప్పుడు వారిని మర్చిపోవడం సరైనది కాదని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులు లాగే ఆశలు కూడా పిఆర్సి ఇస్తామని చెప్పి ఒకటి రెండు నెలలు వచ్చి ఇప్పుడు అసలే మర్చిపోయారని అన్నారు సెకండ్ ఏఎన్ఎం గా నియమించాలని ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కడప నాగమణి పోలేపల్లి భూ బొమ్మ స్వర్ణ సుజాత లత ధనలక్ష్మి ప్రమీల పద్మ భవాని సైదమ్మ లక్ష్మి వెంకటమ్మ వెంకటమ్మ తదితరులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వెంటనే విద్యుత్ లైన్‌మెన్‌ను నియమించాలి -- ఏఈకి సర్పంచుల వినతిపత్రం

- గ్రామంలోని ఇండ్లలో కరెంటు పోతే అడిగితే సమాధానం చెప్పే నాధుడులేరు.
- ఏ ఈ,ఇతర లైన్మెన్ కి ఫోన్ చేస్తే మేము డ్యూటీలో లేము అని సమాధానం చెప్తున్నారు..
- ఇష్టానుసారంగా విద్యుత్ ను తీసేస్తున్నారు..
- మద్దిమల్ల,మద్దిమల్ల తాండ,బంజేరు గ్రామల సర్పంచ్లు

**వీర్నపల్లి జూలై 7 ప్రజావాణి:**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో ఉమ్మడి మద్దిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్‌మెన్ గత పది రోజుల క్రితం పదవీ విరమణ పొందారు. అయితే ఇప్పటి వరకు కొత్త లైన్‌మెన్‌ను నియమించకపోవడంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, ఫ్యూజ్ వైర్ సమస్యలు తలెత్తిన ప్రతిసారీ వాటిని సరిచేసే సిబ్బంది లేక విద్యుత్ సరఫరా గంటల తరబడి నిలిచిపోతోంది. దీంతో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అందక రైతులు పంటలకు నీరు అందించలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వరి నాట్లు వేసిన అనంతరం వెంటనే నీరు



అందించాల్సిన సమయంలో విద్యుత్ లేకపోవడం వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై స్పందించిన ఉమ్మడి మద్దిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని మద్దిమల్ల గ్రామం, మద్దిమల్ల తండా, బంజేరు తండా సర్పంచులు ఈ రోజు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి వెంటనే కొత్త లైన్‌మెన్‌ను నియమించి, విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని లైన్‌మెన్‌ను నియమించాలని, లేకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మద్దిమల్ల సర్పంచ్ ప్యాట్ల రవి, బంజేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బట్టు కృష్ణ, గూగులోతు విష్ణు నాయక్,తెలంగాణ రాష్ట్ర గోర్ సేన మీడియా వింగ్ అధికారప్రతినిధి గూగులోతు రవిలాల్ నాయక్ లు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

- పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రోజు నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 57 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 57,06,612/- విలువైన కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాల కు ఆర్థిక భరోసాగా ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పోచంపల్లి పట్టణ , మండల , గ్రామాల పరిధి లోని ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు , లబ్ధిదారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

- జాతికి గర్వకారణం ఆయన జన్మదినం
- మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూలై 07 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటుగా, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి మాట్లాడుతూ.... దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించడంలో ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. మందకృష్ణ మాదిగ కేవలం ఒక జాతి ప్రయోజనాల కోసమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఉచిత చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్సలు, ఆరోగ్యశ్రీ అమలు, వికలాంగుల పెన్షన్ల సాధన వంటి ఎన్నో సామాజిక ఉద్యమాలకు ఆయన ఊపిరి పోశారని తెలిపారు. సమాజానికి ఆయన చేసిన నిరంతర సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగను 'పద్మశ్రీ' అవార్డుతో గౌరవించడం యావత్ సమాజానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పలు పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. పాల్గొన్న వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, బోరకుంట రాజయ్య, ఆర్య వైశ్య సంఘం నాయకులు సముద్రాల రమేష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గజ్జెల రాజేష్, దొనబండ శంకర్, చెన్న సతీష్, జంగిల్ లక్ష్మణ్ మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘువర్ధన్, వాడ్కాపురం రవి, గజ్జెల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగిలి లక్ష్మణ్, అజయ్, రమేష్, ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా MRPS 32వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ 61వ జన్మదిన వేడుకలు




**జగ్గయ్యపేట, జూలై 7 మన ప్రజావాణి** జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ చింతిరాల గోపి ఆధ్వర్యంలో పేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించడంతో పాటు, జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మిత్రులు స్థానిక అడ్వకేట్ పారా రామారావు సహకారంతో బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి మానవతా సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం వీ౼రూ ఉద్యమం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధించే వరకు ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో MRPS సీనియర్ నాయకులు అన్నేపాక కాంతారావు ,MRPS జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు అమ్మనబోయిన రారాజు, వీ౼రూ వత్సవాయి మండల అధ్యక్షుడు తోళ్ల రవి , మల్లెల కొండ , అన్నేపాక దుర్గ మహేశ్వర , కుక్కల సుదర్శన్ , వేల్పుల నాగేశ్వరరావు , నిమ్మది శామ్యూల్ , గంగిపోగు రమేష్ , ప్రొద్దుటూరు రాజశేఖర్ , ఇరుగు రవీంద్ర , వల్లభదాస్ తిరుపతిరావు, కోట ప్రభుజి , ఆలేటి కిషోర్ (అడ్వకేట్),మారేపల్లి నాగేంద్రం , ఉపెల్లి ప్రసన్న, యేసుపోగు నాగేశ్వరరావు, మాడుగుల నాగేశ్వరరావు,వెంకటరత్నం,కన్నమల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# హరివిల్లు కాలనీలో శ్రీ వీరాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్





**పటాన్‌చెరు, జూలై 7(ప్రజావాణి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని హరివిల్లు కాలనీలో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఐలాపూర్ మాణిక్ యాదవ్, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శ్రీ వీరాంజనేయస్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆకాంక్షించారు.

# ఉపాధి హామీ కూలీల వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలంలోని ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి డబ్బులు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూలీలు అంటున్నారు రోజువారి కూలీపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుతున్నాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పనులు పూర్తి చేసి చాలా రోజులు గడిచిన తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని తెలిపారు దీంతో నిత్యవసర వస్తువులు కొనుగోలు పిల్లల చదువులు వైద్య ఖర్చులు అప్పుల చెల్లింపులు వంటి అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారిందని అన్నారు సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కూలీలు కోరుతున్నారు

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల కొరకు దరఖాస్తు స్వీకరణ...

- ఎస్టీ లకు ఉచిత ప్రవేశాలు..
- ఈసారి నుండి సైన్స్ ప్రాక్టికల్స్ స్టడీ సెంటర్ లోనే.
- భువనగిరి కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరి శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో బీఏ , బీకమ్ , బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు ఆగస్టు నెల 7వ తేదీ వరకు అవకాశం ఉందని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి స్టడీ సెంటర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సైన్స్ ప్రాక్టికల్స్ స్టడీ సెంటర్ లోనే నిర్వహిస్తారని అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ విద్యాభ్యాసం , అతి తక్కువ ఫీజులతో నాణ్య మైన విద్యను పొందుటకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.
ప్రైవేట్ , ప్రభుత్వ రంగాలలో ఉద్యోగం చేస్తూ , చదువును మధ్యలో ఆపేసిన వారు , గృహిణులు , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్టీలకు (గిరిజనులకు) ఉచితంగా డిగ్రీ ప్రవేశ సౌకర్యం కల్పించిందని , ఇట్టి అవకాశాన్ని ఎస్టీలు వినియోగించుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కొరకు ఈ యూనివర్సిటీ డిగ్రీ సర్టిఫికెట్ , ఇతర యూనివర్సిటీల డిగ్రీ సర్టిఫికెట్ లతో సమానమని ఆయన అన్నారు. అలాగే డిగ్రీ చదువుతున్న సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి కూడా ఆగస్టు 7 వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని , మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య , మొబైల్ నెంబర్ 90005 90545 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లు, ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంగళవారం మధిర నియోజకవర్గంలోని దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోడౌన్, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో ఉన్న యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులకు పంపిణీ చేసిన బస్తాల సంఖ్య, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు, రానున్న సరఫరాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వానాకాలం సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానం పారదర్శకమైన ఎరువుల పంపిణీకి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లాతో పాటు మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు కూడా యాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. నానో యూరియా వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, ప్రయోగాత్మకంగా కొంత విస్తీర్ణంలో ఉపయోగించి ఫలితాలను పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంట అవసరానికి తగిన మోతాదులోనే ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో ఖమ్మం శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**చిలుకూరు జూలై 07(ప్రజావాణి):** చిలుకూరు మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేశారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణతలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 32 సంవత్సరాల సుదీర్ఘ వర్గీకరణ పోరాటంలో అలుపెరగని ఉద్యమాలు చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించుట కొరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వాళ్ళ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వర్గీకరణ కోసం ప్రాణాలను విడిచారని, జాతి ఎదుర్కొంటున్న అవమానాలను అన్యాయాలు వివక్షను మూడు దశాబ్దాల క్రితమే గుర్తించి వాటి నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేస్తూ, మందకృష్ణ మాదిగ స్థాపించిన ఈ మాదిగ దండోరా నేటికీ 31, సంవత్సరాలు పూర్తి చేసుకుని 32, సంవత్సరంలో అడుగుపెట్టిందని, మందకృష్ణ మాదిగ చేసే ప్రతి ఉద్యమంలోనూ ఒకే వర్గానికి పరిమితం కాకుండా సబ్బండ వర్గాలకు న్యాయం కోసం నిరంతరం పోరాడుతూ ముందుకు తీసుకుపోతున్నారని, ఎన్ని అవమానాలు ఎదురైనా ఎన్ని అవరోధాలు వచ్చిన చెక్కుచెదరకుండా ఉద్యమాన్ని నడిపిస్తూ అనుకున్న లక్ష్యం సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఎంతోమంది జాతి బిడ్డల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణ ఫలాలు జాతిలోని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్యంతోని మందకృష్ణ మాదిగ ముందుకు పోతున్నారని, చదువుకునే విద్యార్థులు వారి యొక్క లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని ఏబిసిడి వర్గీకరణతో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుకూరు మండల ఇన్చార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ, జిల్లా నాయకులు సిద్దుల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపాటి రంజిత్ మాదిగ, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి, కోశాధికారి నూకపంగు వీరబాబు, ఎం జె ఎఫ్ మాజీ అధ్యక్షులు కాంపాటి గురవయ్య, 13వ వార్డు మెంబర్ కందుకూరి స్వప్న నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు కందుకూరి రాకేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిద్దెల ప్రభాకర్, మల్లె పనులు శోభన్, కందుకూరి సైదులు, శివ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- పీహెచ్సీలు, యూపీహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**మన సమగ్ర ప్రజావాణి జులై 07 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్ వైరింగ్, లైటింగ్, ఫ్యాన్లు, ఇతర చిన్నచిన్న మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన అంచనా ప్రతిపాదన లను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పీహెచ్సీని అన్ని విధాలుగా బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, లక్ష్య సాధనలో వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రజల్లో అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అందేలా కృషి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికన్ గున్యా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, డాక్టర్ శశాంక్, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సమావేశంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి

**మన సమగ్ర ప్రజావాణి జులై 07 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రేవిషన్ ) ప్రక్రియపై ఆందోల్ అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయడం, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు మరియు బి ఎల్ ఏ -2 లు సమన్వయంతో పని చేస్తూ ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంత్ రావు కులకర్ణి, ఎస్



ఐ ఆర్ జిల్లా కన్వీనర్ రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్డి, ఎస్ సీ మోర్చా



జిల్లా అధ్యక్షులు చంటి ప్రభు అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు జగదీశ్,భూమయ్య వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కొమ్మిడి నర్సింహారెడ్డి లాంటి నాయకుని కోల్పోవడం బాధాకరం...

- ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు.
- ఆయన ప్రజా జీవితం ఎందరికో ఆదర్శప్రాయం.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ మాజీ



శాసనసభ్యులు , తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొమ్మిడి నర్సింహారెడ్డి మరణవార్త ఎంతో బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ , ప్రజా సేవనే జీవిత ధ్యేయంగా మలచుకున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. నిరాడంబరత , నిబద్ధత , ప్రజల పట్ల అంకిత భావంతో సాగిన ఆయన ప్రజా జీవితం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. కొమ్మిడి నర్సింహారెడ్డి మరణం తెలంగాణకు , ప్రజా జీవితానికి తీరని లోటు , వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ , ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు.

# యువతలో క్రీడా చైతన్యం పెంపొందించడమే ధ్యేయం వింగ్స్11 జట్టుకు జెర్సీల అందజేత

- క్రీడాకారులకు టీ సెట్స్ అందజేసిన సామాజిక కార్యకర్త
- టి హెచ్ ఆర్ టీమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హరీష్ వర్మ అప్పని

**జమ్మికుంట జులై 7 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా వింగ్స్11 జట్టుకు తన్నీరు హరీష్ రావు (టి హెచ్ ఆర్) టీమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హరీష్ వర్మ అప్పని జెర్సీలను బహుకరించారుఈ సందర్భంగా హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ యువతే దేశానికి సమాజానికి బలమైన పునాది అని అన్నారు యువత చెడు అలవాట్లు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారుక్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించి క్రమశిక్షణ, జట్టు భావన నాయకత్వ లక్షణాలను పెంచుతాయనిపేర్కొన్నారు అదేవిధంగా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న తన్నీరు హరీష్ రావు సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలు ప్రజాసేవా కార్యక్రమాలను యువత సహకారంతో మరింత



విస్తృతంగా కొనసాగించేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హరీష్ వర్మ అప్పని తెలిపారు సమాజ అభివృద్ధి యువత సంక్షేమం క్రీడల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు టి హెచ్ ఆర్.టీమ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారుక్రీడలు యువతను ఆరోగ్యవంతమైన బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ ప్రతి యువకుడు తన ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా వింగ్స్11 జట్టు సభ్యులు హరీష్ వర్మ అప్పనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందించిన జెర్సీలు తమలో మరింత ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. ఈ




టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించేందుకు కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో తన్నీరు హరీష్ షో టీమ్స్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కాత్రేవుల అజయ్ యర సుమన్ వింగ్స్ లెవెన్ టీం మెంబెర్స్ పాల్గొన్నారు

# మతోన్మాదంపై పోరాటమే శరణ్యం

- అయోధ్య కానుకల చోరీపై సిబిఐ విచారణ జరపాలి
- కానుకల చోరీపై బిజెపి బాధ్యత వహించాలి
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- సిపిఐ ఆధ్వర్యంలో తొర్రూర్ లో రాస్తారోకో

**తొర్రూర్ : జులై 7(ప్రజావాణి)**అయోధ్య రామ మందిరం కానుకల చోరీపై వెంటనే సిబిఐ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో రామ మందిరం కానుకల చోరీపై సిబిఐ విచారణ జరుపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకోలో పాల్గొన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో పెద్ద ఎత్తున రామ భక్తుల కానుకల చోరీ జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, కుంభకోణం బయట పడినా నిందితులను రక్షించే ప్రయత్నం




చేస్తున్నదని అన్నారు. దేవాలయములో దోపిడీకి బిజెపి బాధ్యత వహించాలన్నారు. హిందూత్వం పేరు చెప్పి ఆలయ సంపద దోపిడీ చేశారని, బీజేపీ నాయకులు దీనిపై సమాధానము చెప్పాలని డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో బీజేపీ నాయకుల గుడి దోపిడీ చూస్తే భక్తుల గుండె తరుక్కుపోతుందని, దేవాలయాలకి బీజేపీ తీరని అన్యాయం చేస్తున్నదని అన్నారు. గుడి లో ఉన్న దేవుడికి కూడా రక్షణ లేదని,బీజేపీ దోపిడీ చూసి దేవుడు కూడా వణికిపోతున్నాడని అన్నారు.హిందుత్వం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీ చేతిలో దేవాలయాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ఆలయాల పవిత్రతకు భంగం కలుగుతున్నదని, బీజేపీ తీరుతో భక్తుల గుండెల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నదని అన్నారు. దేవుడి సొమ్ము దేవుడికే దక్కాలని, బీజేపీ దోపిడీని అడ్డుకుని ఆలయాలను కాపాడుకోవాలన్నారు. దేవాలయాల సంపదను దోచుకుంటున్న బీజేపీతో హిందూ ధర్మానికి పెద్ద ప్రమాదం ఏర్పడిందని, గుడిలో దోపిడీతో ఆ పవిత్రతకు భంగం కలిగిందని అన్నారు. రామ మందిరం విషయములో బీజేపీ తీరుతో భక్తుల విశ్వాసం దెబ్బతిన్నదని అన్నారు. దేవుడి ఆస్తి దేవుడికే చెందాలని,బీజేపీ దోపిడీని సహించరాదని, బీజేపీ నాయకులు చేసిన ఆలయ దోపిడీని ఖండిస్తున్నామని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, సిపిఐ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నన్ను సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ నేతలు ఓమ బిక్షపతి బందు మహేందర్ కిరణ్ లక్ష్మణ్ పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగ చారి వరిపల్లి వెంకన్న నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అక్కెనపల్లి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్

- ఎకరం ప్రభుత్వ భూమి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

**ప్రజావాణి,నంగునూరు, జూలై 7:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైంది. దీని నిర్మాణం కోసం ప్రభుత్వం ఒక ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఈ నెల నాలుగవ జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఉత్తర్వులు(ప్రో.నం. ఇ1/1643/2026) జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, అక్కెనపల్లిలోని 282 సర్వే నంబరులో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని టీజీఎస్‌పీడీసీఎల్‌కు ముందస్తు అప్పగించేందుకు అనుమతి ఇచ్చారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, స్థానిక ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. భూ కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు పంచనామా ఆధారంగా భూమిని టీజీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్‌కు అప్పగించాలని నంగునూరు తహశీల్దార్‌ను ఆదేశించారు. మార్కెట్ విలువ ఖరారు చేసి రెవెన్యూ శాఖ నిబంధనల ప్రకారం తదుపరి భూ బదలాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. ఈ భూమిని సబ్ స్టేషన్ నిర్మాణం కోసమే వినియోగించాలని, ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడంతో పాటు భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.



# గంజాయి వంటి మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా

- మత్తు పదార్థాలను నిర్మూలించాలి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్
- మద్యం విక్రయ కేంద్రాల పరిసరాల్లో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి
- టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు చేపట్టాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 7.**గంజాయి వంటి మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తూ మత్తు పదార్థాలను నిర్మూలించుటకు తెలంగాణ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎక్సైజ్ శాఖ పనితీరు పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాలు పూర్తిగా నిర్మూలించాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై పాఠశాలలు ,కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు, 5 బార్లు కు 2024-2025 వ సంవత్సరానికి 574.08 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని, 2025 వ సంవత్సరానికి 410. 44 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తామని,పాఠశాలలో ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు నాగేశ్వరరావు, నరేందర్, సలాం ముస్తఫా, మాన్ సింగ్, రాజేష్, రామచందర్, ఖాజా ఆహమ్మద్, అరుణ, విజయ్ సిద్ధార్థ, హరీష్ లు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.



**కోటగిరి/ప్రజావాణి:-**కోటగిరి మండల కేంద్రంలో మంగళ వారం ఎమ్మార్పీఎస్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలతో పాటుగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు అలాగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం మాట్లాడుతూ.మాదిగల అభ్యున్నతి కోసం ఉదయించిన సూర్యుడు వంటి మహానీయుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు.సబ్బండ కులాల ఆశాజ్యోతి,ఎస్సీ వర్గీకరణ సాధించిన మహోన్నత వ్యక్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నేడు జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. 1994 జులై 7 న మందకృష్ణ మాదిగ స్థాపించిన మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నేటికీ 32 వసంతాలు పూర్తిచేసుకొందన్నారు. అందుకు అనుగుణంగా ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణను సాధించుకుందని అన్నారు. మాదిగల ఆత్మగౌరవ పోరాటంలో ఎమ్మార్పీఎస్ పాత్ర కీలకమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోటగిరి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ జి.హనుమంతు,కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్,పిఎసిఎస్ కోటగిరి చైర్మన్ కూచి సిద్దు,ఎమ్మార్పీఎస్ కోటగిరి మండల ఉపాధ్యక్షులు కన్నం శీను, కోటగిరి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జెండా దినేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం సాయిలు,హస్కుల రవి, లాలయ్య,శ్రీకాంత్,ఆర్టీసీ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**చిలుకూరు జూలై 07(ప్రజావాణి):** పద్మశ్రీ పురస్కార గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని హైదరాబాద్‌లోని వారి నివాసంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు



మంగళవారం చిలుకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, అణగారిన వర్గాల సాధికారత కోసం పద్మశ్రీ మందకృష్ణ మాది దశాబ్దాలుగా అలుపెరగని ఉద్యమాన్ని కొనసాగిస్తూ లక్షలాది మంది బడుగు, బలహీన వర్గాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం భారత సామాజిక ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి చేపడుతున్న ఉద్యమాలకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులు, మార్గదర్శకత్వం, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని కోరుకుంటున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు.

# మీ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోండి...

- ఈనెల 18న చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం.
- 2వ లోక్ అదాలత్ 21 నవంబర్ 2026 న నిర్వహిస్తాం.
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. జయరాజు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు , సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మంగళవారం రోజు పత్రికా ప్రకటన చేస్తూ చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ఈ నెల అనగా 18 జులై శనివారం మొదటగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా 976 కేసులు పెండింగులో ఉండగా ఇప్పటివరకు దాదాపు 180 కేసులు పరిష్కార నిమిత్తం గుర్తించామని , ఇట్టి కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు ఇప్పటికే ఎలక్ట్రానిక్ మోడ్ లో నోటీసులను అంద చేస్తున్నట్లు బ్యాంకు , ఆర్థిక సంస్థలు , ప్రైవేట్ పార్టీలు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకొని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. భువనగిరి , ఆలేరు , రామన్నపేట , చౌటుప్పల్ , యాదాద్రి కోర్టులలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసామని , ఈ హెల్ప్ డెస్క్ ల ద్వారా తగిన న్యాయ సహాయం , సేవలు ప్యానల్ లాయర్లు అంద చేస్తారని తెలుపుతూ రెండవ ప్రత్యేక లోక్ అదాలత్ తిరిగి 21 నవంబర్ 2026 రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నగరంలో 58వ డివిజన్ బిసి కాలనీలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ల పనులకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరంలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళా దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారుమళ్లకు వెంటనే కాళేశ్వరం నీటిని విడుదల చేయాలి

● బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, జూలై 07 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి, రైతుల నారుమళ్లను ఎండిపోకుండా కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షుడు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులో ఉన్నప్పటికీ, సాగునీరు అందించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారుమళ్లకే నీరివ్వని ఈ ప్రభుత్వం, రేపు నాట్లు వేసిన తర్వాత పంటలను ఎలా కాపాడుతుందో సమాధానం చెప్పాలని వారు నిలదీశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో లక్ష మంది రైతులతో కాళేశ్వరం ప్రాజెక్టును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం ఎండపల్లి మండల బీఆర్ఎస్ శ్రేణులు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ పత్రికా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పడిదం నారాయణ, ముక్తి చెందు, ఉప్పు రాజయ్య, తనుగుల జగతి, గంగాధరి రాజేశం, చెలుపూరి లచ్చయ్య, మంతెన సతీష్, మంతెన రామయ్య, దాసరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సంఘం ఎన్నికలు ఏకగ్రీవం.. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరణ





**మన సమగ్ర ప్రజావాణి జులై 07 (జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు చేనేత సహకార సంఘము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు పడిగే సత్యం ,ఉపాధ్యక్షుడు అనంత్ రాజ్, కోశాధికారీగా వెంకటేశంని నియమించారు .మిగతా పెద్దలు డైరెక్టర్లుగా చిట్యాల మధు, రమేష్ ఇద్దరు మహిళలు మొత్తము తొమ్మిది మంది తో నూతన చేనేత సంఘము ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణరెడ్డి,వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) కౌన్సిలర్ రాజశేఖర్ మాజీ కౌన్సిలర్లు అల్లే శ్రీకాంత్ నాగరాజ్ (నాని )మాజీ చేనేత సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ ఇతర సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ "అభివృద్ధి" పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి... !

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులతో పాటు, మహాప్రస్థానం, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి నిర్మాణ పురోగతి, నాణ్యత, పనుల వేగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ , మధిర పట్టణ అభివృద్ధికి కీలకమైన యూజీడీ వ్యవస్థ పూర్తయితే పారిశుద్ధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వైరా నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ భవిష్యత్తులో వరదల ప్రభావాన్ని తగ్గించడంలో, నది పరివాహక ప్రాంత ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజనీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, పనులు జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, మధిర మున్సిపల్ చైర్ పర్సన్, మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ ప్రజా ఉద్యమాలకు ఉత్తేజం నాగన్న అజరామర గానం

● అరుణోదయ నాగన్న మరణం సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు

● బొడ్డపాడులో ఘనంగా జరిగిన నాగన్న సంతాప సభ





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మండలము బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం నిర్వహించిన సంతాప సభలో ఘనంగా నివాళులర్పించిన విప్లవ, ప్రజా సంఘాలు, ప్రజలు. ప్రధాన ప్రసంగం చేసిన అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ ఐదు దశాబ్దాల పాటు విప్లవ గొంతుకై.. తన ఉద్యమగళంతో ప్రజల్లో చైతన్యాన్ని, ఉద్యమ స్ఫూర్తిని నింపిన 'అరుణోదయ' నాగన్న మృతికి పలు విప్లవ, ప్రజా సంఘాల నాయకులు, కవులు , రచయితలు, గాయకులు ఘనంగా నివాళులర్పించారు. విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో అరుణోదయ వ్యవస్థాపక ప్రముఖులు, తన జీవితాంతం సాంస్కృతిక ఉద్యమానికే అంకితమైన అరుణోదయ నాగన్నగా సాంస్కృతిక రంగంలో ప్రసిద్ధుడైన కామ్రేడ్ పరకాల నాగన్న మృతి విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని, విప్లవ ప్రజా ఉద్యమాలకు ఉత్తేజాన్నిచ్చిన నాగన్న గానం అజరామరమని, అరుణోదయ నాగన్న గళం నిత్య పోరాటాల స్వర జ్వలనమని ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన విప్లవ నివాళులని ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. మంగళవారం జూలై 7న బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ .రామారావు, ఎ. సోమేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన నాగన్న సంతాప సభలో ఆయన పాల్గొని ప్రధాన ప్రసంగం చేశారు. అరుణోదయ వ్యవస్థాపక ప్రముఖ త్రయంగా సాంస్కృతిక చరిత్రకెక్కిన కామ్రేడ్ కానూరి , కామ్రేడ్ రామారావు , కామ్రేడ్ నాగన్న.. ఈ ముగ్గురిలో ఇంతవరకూ భౌతికంగా మిగిలి ఉన్న కామ్రేడ్ నాగన్న మృతితో ఇప్పుడు అరుణోదయ వ్యవస్థాపక త్రయం లేని లోటును సాంస్కృతివోద్యమం ఎదుర్కొనే విషాద స్థితిని రాజశేఖర్ వివరించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సను పొందుతూ జూలై 3న ఖమ్మంలో కామ్రేడ్ నాగన్న తుది శ్వాసను విడిచి విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో తీవ్ర విషాదాన్ని నింపారన్నారు. ఆయనతో కలిసి సాగిన అరుణోదయ జ్ఞాపకాలు , ఆయన సాంస్కృతిక ఉద్యమానికి అందించిన సేవలు, చేసిన బాసలు, చెప్పిన కర్తవ్యాలను మన ముందు విడిచి ఆయన మన నుంచి భౌతికంగా దూరమయ్యారని అన్నారు. కామ్రేడ్ నాగన్న ఏ చిన్న గౌరవాన్నీ ఆశించలేదు. ఏ సన్మానాల వాసనకూ ఆయన లొంగిపోలేదు. వలసవాదానంతర కాలం ప్రసవించిన విప్లవ స్వాప్నిక గళం అరుణోదయ నాగన్న. కాలం కడలిమీద చెరిగిపోని అలలగానం నాగన్న. నాగభూమి మీద నృత్యించిన జన చైతన్యం అరుణోదయ నాగన్న. కవిగా, గాయకుడిగా, పూర్తికాల విప్లవ కార్యకర్తగా నాగన్న బహుముఖీన కృషిని ఈ సమాజానికి నాగన్న అందించారు. విప్లవ గాయకుల నిరుపమానమైన త్యాగాలను, వాళ్లు సమాజానికి సమకూర్చిన నూత్న వెలుగులను మూల్యాంకనం చేయడానికి అరుణోదయ నాగన్న ఆలాపన , గొంతుక ఒక ఆలంబన. అలజడి నిండిన వాతావరణ నేపథ్యంలో ఒక నిరుపేద కుటుంబం నుంచి పరకాల నాగన్న పయనం మొదలైందనీ సన్నశెట్టి వివరించారు . వర్గ వైరుధ్యాలను పదును పెడుతున్న కాలంలో సాయుధ పంథా, పార్లమెంటరీ పంథాలలో ఏది సరైనదో తేల్చుకోవడానికి మేధో సంఘర్షణ జరుగుతున్న కాలంలో ఆయన కమ్యూనిస్టు పోరాటాలకు ఆకర్షితుడయ్యాడనీ తన గానం, అభినయం ద్వారా ప్రజాయుద్ధ కాలాన్ని పరుగెత్తించిన యోధుడుగా పరకాల నాగన్న తన ప్రయాణాన్ని సాగించాడని తెలిపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిరంతరం ప్రజల మధ్య సంచరిస్తూ, పాడుతూ ఆడుతూ పూర్తికాల కార్యకర్తగా అడవుల వెంట తిరిగాడు. అమరుల నెత్తుటి త్యాగాలను ఆకాశమంత ఎత్తు ఎత్తిపట్టాడు. కాచనపల్లి అడవులలో కనుమూసిన అమరులను తలచి గేయమయ్యాడు. అన్న అమరుడురా మన రామనరసయ్య అంటూ శోకాన్ని ఆలపించాడు. విప్లవోద్యమంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో కూడా నాగన్న మమేకమయ్యాడు. అరుణోదయ కవుల పాటలకు జీవం పోసిన గొప్ప గాయకుడు నాగన్న. కానూరి మొదలు యోచన వరకూ ఎందరో రాసిన పాటలకు తన గాత్రంతో రక్తమాంసాలిచ్చి జీవం పోశాడు. ఇంటిని వదిలేసి అరుణోదయ సంస్థనే ఇంటిపేరును చేసుకున్నాడు. అరవై ఎనిమిది యేండ్ల సుదీర్ఘ విప్లవ జీవితంలో వ్యక్తిగత ఆస్తి లేని అసలు సిసలైన కమ్యూనిస్టు నాగన్న. ఎంతోమంది నిరుపేదలకు గుడిసెలు వేయించి, వాటికి పట్టాలు ఇప్పించే పోరాటంలో భాగంగా చాలా కొత్త గ్రామాలకు ఆయన పాటలు పునాదులు వేశాయి. తనకున్న విలువను ఆయన ఏ మార్కెట్లోనూ అమ్మకానికి పెట్టలేదు. మార్క్సిజం, లెనినిజం, మావోయిజం పట్ల అచంచల విశ్వాసం ఆయనకు. ఈ సమాజం నాగన్నను నిరంతరం గుర్తు చేసుకోవడమే కాదు, ఆ స్వరాన్ని పదేపదే మననం చేసుకుంటూ ఆ సంగీత సంద్రంలో ఓలలాడుతూనే వుంది... ఉంటుంది. అరుణోదయ నాగన్న కీర్తిపతాకం రెపరెపలాడుతూనే వుంటుందని నాగన్న పోరాట జీవితాన్ని తన ప్రసంగంలో సన్నశెట్టి వివరిస్తూ నివాళు లర్పించారు. సంతాప సభ ప్రారంభానికి ముందు నాగన్న చిత్రపటానికి పూలదండను వేసి, పుష్పాలతో అరుణాంజలి ఘటించారు. ఈ సభలో విప్లవ ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు, కవులు , రచయితలు మేధావులు పాల్గొన్నారు. సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం శ్రీకాకుళం జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జుత్తు వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి సవలాపురపు కృష్ణవేణి, పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బతకల ఈశ్వరమ్మ, పోతనపల్లి సుకుమ,...... తదితరులు పాల్గొని మాట్లాడారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, సి ఎల్ సి రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్తిరి దానేష్, ఏబీఎం రాష్ట్ర నాయకులు జోగి కోదండరావు , లి బరేషన్ జిల్లా కార్యదర్శి తామడ సన్యాసిరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం రామారావు, పి కె ఎస్ జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన , పిడిఎం రాష్ట్ర నాయకులు సాలిన వీరాస్వామి, ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కోర్రోయి నేలకంఠం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి , నేతింటి నీలం రాజు, పీవో డబ్ల్యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కుసుమ, బి. ఈశ్వరమ్మ , పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం .వినోద్ గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, మామిడి భీమారావు, పి వై ఎల్ జిల్లా కన్వీనర్ సార జగన్, ప్రజా కళాకారులు వంకల రాజారావు, కుత్తుం వినోద్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడుంది...

● గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలి.

● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 07** గ్రామ పంచాయతీలను ఆర్థికంగా,పరిపాలనా పరంగా మరింత బలోపేతం చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ , గ్రామీణ నీటి సరఫరా శాఖ , మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం రోజు హైదరాబాదు నుంచి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు , 16వ ఆర్థిక సంఘం నిధుల విని యోగం , గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి , గ్రామీణ నీటి సరఫరా , మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అన్ని జిల్లాల కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామం తన అవసరాలను స్వయంగా గుర్తించి , దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనాల కోసమే వినియోగించాలని , ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు. నిధుల విని యోగంలో పూర్తి పారదర్శకత , జవాబు దారీతనం పాటించాలని ఆదేశించారు. 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై ప్రతి సర్పంచ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శికి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. నిధుల వినియోగ మార్గ దర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలని , గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలు నిర్ణయించాలన్నారు. రేపటి నుంచి జిల్లాల వారీగా మూడు రోజుల పాటు సర్పంచులు,గ్రామ పంచాయతీ కార్య దర్శులు ,సంబంధిత అధికారులకు సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక , 16వ ఆర్థిక సంఘం నిధుల విని యోగం , గ్రామ పాలన , ఆర్థిక నిర్వహణ , చట్ట పరమైన అంశాలపై విస్తృతంగా శిక్షణ అందించాలని చెప్పారు. అలాగే విబిజి రామ్-జి చట్టం పై ప్రతి సర్పంచ్ , కార్యదర్శికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో చట్ట బద్ధమైన పరిపాలనకు ఇది ఎంతో అవసరమని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు , సర్పంచులు , కార్యదర్శులు విధిగా హాజరు కావాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని , నీటి కొరత (లేదా) ఇతర సమస్య లు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టా లని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలు బలపడితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని , గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్రాభి వృద్ధి సాధ్య మవుతుందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు , అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జెడ్పి సిఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , అడిషనల్ డిఆర్డిఓ సురేష్,డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ హటావో -- సిద్ధాపూర్ బచావో

● నినాదాలతో షాద్‌నగర్ చౌరస్తాలో ధర్నా

● షాద్ నగర్ ముఖ్య కూడలి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

-- వివిధ పార్టీల నాయకుల సంఘీభావం





**షాద్‌నగర్ ప్రజావాణి జూలై 7:** సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ "డంపింగ్ యార్డ్ హటావో -- సిద్ధాపూర్ బచావో" నినాదాలతో షాద్‌నగర్ చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రజల తరపున తన మద్దతు ప్రకటించారు. అనంతరం షాద్‌నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రాన్ని సమర్పించారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ భూముల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎమ్మె సత్యనారాయణ,కడెం శ్రీనివాస్ గౌడ్,వఇ్గ్రాజ రామకృష్ణ,తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రీయ యాజమాన్యంతోనే మామిడి దిగుబడులు పెంపు

- ఆలూరులో జిల్లా స్థాయి మామిడి అవగాహన సదస్సు





**రాయికల్;జులై 07 (ప్రజావాణి)**గత నాలుగేళ్లుగా మామిడి దిగుబడులు తగ్గడంతో రైతులు తోటలను తొలగించే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగుపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమల శాఖ అధికారి కట్ట లత మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా దిగుబడులు గణనీయంగా పెంచుకోవచ్చని రైతులకు సూచించారు.పంట కోత పూర్తయిన 15 రోజుల తర్వాత నుంచి జూలై నెలాఖరు వరకు కొమ్మల కత్తిరింపులు చేపట్టాలని, తోట మధ్యలో నిలబడినప్పుడు సూర్యరశ్మి 50 శాతం మేర నేలపై పడేలా చెట్లను తీర్చిదిద్దాలని తెలిపారు. కత్తులు, గొడ్డళ్లు కాకుండా రంపంతోనే కత్తిరింపులు చేయాలని,అనంతరం కత్తిరించిన భాగాలపై బోర్డో పేస్ట్ పూయాలని సూచించారు.కాండం పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. క్లోరోపైరిఫాస్ కలిపి కాండంపై పిచికారీ చేయాలని తెలిపారు.బిందు సేద్యం ద్వారా నీటి యాజమాన్యం చేపట్టాలని, ప్రతి చెట్టుకు ఒకటి లేదా రెండు డ్రిప్ లైన్లను చెట్టు నుంచి ఐదు అడుగుల దూరంలో ఏర్పాటు చేసి అవసరమైన మేర నీటిని అందించాలని రైతులకు సూచించారు.మామిడి తోటల సంరక్షణ,శాస్త్రీయ సాగు విధానాలు, దిగుబడుల పెంపునకు అనుసరించాల్సిన మెళకువలపై అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు

# ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు మరిన్ని కొత్త ప్రణాళికలతో ముందుకు..

- రూ.5.60 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పూర్తి దశలో త్వరలోప్రజలకు అందుబాటులో కి....
- ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ఎల్ల వెల్లలా కట్టబడి అంకిత భావంతో. పనిచేస్తున్నది..
- కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తంరెడ్డి బ్రిడ్జి పనుల పరిశీలన
- మండలంలో నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలతో ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది..



**షాద్ నగర్ ప్రజావాణి జూలై 07:** షాద్నగర్ నియోజకవర్గం లోని కొందూరు మండలంలో రేగడి చిల్కమర్రి--రామచంద్రపురం గ్రామాల మధ్య రూ.5.60 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జిలు, కల్వర్టుల పనులు తుది దశకు చేరుకున్నాయి. నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు, కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో కొందుర్గు మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని అన్నారు. మండలంలోని శ్రీరంగాపూర్, చెరుకుపల్లి, అయోధ్యాపూర్ తండా,తంగళ్లపల్లి,ముట్పూర్ గ్రామాలకు రూ. 100 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా అగిర్యాల, భైరంపల్లి, లక్ష్మీదేవునిపల్లి, టేకులపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఉత్తరాస్పల్లి--టేకులపల్లి మధ్య రూ.1.26 కోట్లతో, తంగళ్లపల్లి--చించోడు గ్రామాల మధ్య రూ.1.98 కోట్లతో వంతెనలు,రేగడి చిల్కమర్రి--రామచంద్ర పురం మధ్య రూ.1.10 కోట్లతో కల్వర్టులు, తంగళ్లపల్లి--గంగన్నగూడ రహదారిపై రూ.1.26 కోట్లతో కల్వర్టులు, చిన్న వంతెనల మరమ్మతు పనులు పూర్తికి చేరుకున్నాయని తెలిపారు.గతంలో కొందుర్గు మండలానికి ఏకీకృత పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, పరిగి రహదారి నాలుగు లైన్ల విస్తరణ, మండల కేంద్రంలో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున,ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంజిరెడ్డి, కోయల నర్సింలు, ఏఈ తేజ్ మెహ్రాన్,కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,విష్ణు తదితరులు పాల్గొన్నారు..

# ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం నూతన కమిటీ నియామకం

- మండల అధ్యక్షుడిగా వానరసి స్వామి..
  ఉపాధ్యక్షులుగా సదుల స్వామి, కప్పేరా అనిల్ కుమార్



**షాద్ నగర్ ప్రజావాణి జులై 07:**బేడ బుడగ జంగం షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం సమావేశం నిర్వహించి నూతన మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఘనంగా సత్కరించారు.నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా వానరసి స్వామి, ఉపాధ్యక్షులుగా సదుల స్వామి, కప్పేరా అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సదుల ఆనంద్,కోశాధికారిగా సదుల నందులను నియమించారు. ఈ సందర్భంగా తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ బేడ బుడగ జంగం సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతానికి నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశానికి సంఘం ముఖ్య నాయ కులు వానరసి యాదయ్య, కళ్లెం ఉషయ్య, సదుల అంజయ్య, సదుల బాలకృష్ణ, సదుల పెంటయ్య, తూర్పాటి జంగయ్య, సదుల సత్యనారాయణ, సదుల యాదయ్య, కాలేం లింగం, తూర్పాటి దశరథ్, ఎన్. పెట్టయ్య, తూర్పాటి మల్లేష్, ఎస్. శ్రీశైలం, డి. లోకేష్, టి. పరశురాం, ఎస్. బిక్షపతి, టి. శ్రీశైలం, ఏం. మల్లేష్, వి. యాదయ్య, కే. జంగయ్య, కప్పేరా అంజయ్య, ఏం. యాదయ్య, బి. యాదయ్య, ఏం. నరసింహులు, ఏం. రాములు, కే. అంజి, ఎస్. సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలి -- షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆర్.ఎన్. రావు (రాము) నిరసన




**షాద్‌నగర్, ప్రజావాణిజూలై 07:**షాద్‌నగర్( బస్ స్టాండ్ దగ్గర,) ముఖ్య కూడలిలో చౌరస్తా విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) జారీ చేసిన ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త ఆర్.ఎన్. రామారావు (ఆర్.ఎన్. రాము) మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ, 2026 ఫిబ్రవరి 10న అడిషనల్ కలెక్టర్ కె. శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు పంపిన అధికారిక లేఖలో, షాద్‌నగర్ బస్ స్టాండ్ చౌరస్తాలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించినట్లు తెలిపారు.ఆ లేఖలో ఆర్‌డబీ శాఖ నివేదిక ప్రకారం షాద్‌నగర్--పరిగి రహదారి విస్తరణకు రూ.5.54 కోట్ల నిధులు మంజూరయ్యాయని, చౌరస్తా అభివృద్ధి పనులు చేపట్టాలంటే మిగిలిన మూడు వైపులా ఉన్న ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించాలని, అనంతరం జంక్షన్ అభివృద్ధి పనులు కూడా చేపట్టవచ్చని పేర్కొన్నట్లు ఆర్.ఎన్. రాము వివరించారు.
అయితే, అడిషనల్ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రజలకు మరియు తనకు పొంతనలేని సమాధానాలు ఇస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.
ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన షాద్‌నగర్ చౌరస్తా విస్తరణపై ఇకనైనా అధికారులు స్పందించి, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలను వెంటనే అమలు చేసి ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఐఐఐటి బాసర సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

- ఇద్దరు విద్యా వాలంటీర్లకు వేతనాలను అందజేత





**మేడిపల్లి జూలై 07( మన ప్రజావాణి)** మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సందర్శించి, ఐఐఐటి బాసరలో సీటు సాధించిన విద్యార్థిని ఎం.చందనను సన్మానిం చారు.ఆమెకు ట్రంక్ బాక్స్, పరుపు తదితర అవసరమైన సామగ్రిని అందజేశారు.ఈ సంద ర్భంగా దొంతిరి హరిశంకర్ రెడ్డి,ప్రధానోపా ధ్యాయులు ఎల్.సత్యప్రసాద్,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విజయాల కోసం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు విద్యా వాలంటీర్లకు వేతనాలను అందజేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్య ప్రసాద్,పాఠశాల విద్యార్థులు సిబ్బంది తరపున దొంతిరి హరిశంకర్ రెడ్డి గారి ఉదార సహకారం, విద్యాపట్ల చూపుతున్న ఆదరణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 7, ప్రజావాణి:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ కుమార్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 20 మంది నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే ప్రత్యా మ్నాయమని అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రంతో పాటు మంథని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, రోడ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి కార్యక్రమాలను మంత్రి ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షలవెల్లువ.

- మంతని డివిజన్ నాయకుడు.
- ఊట్ల శ్రీను.



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ తెలిపిన మంథని డివిజన్ దళిత నాయకుడు ఓట్ల శ్రీను. దళితుల కోసం సామాజిక న్యాయం సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మర నియమని కొనియాడారు ఆయన చేసిన ఉద్యమాలు అనగారిన వర్గాల అభివృద్ధికి విశేషంగా దోహద పడ్డాయని అన్నారు దళిత జాతిలో పుట్టి దళిత బిడ్డ గర్వపడేలా తల ఎత్తుకొని బతికేలా వ్యవస్థను తీసుకువచ్చి దళితుల కోసం సామాజిక న్యాయం కోసం పోరాడిన మందకృష్ణ మాదిగ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు

# పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

- ఎమ్మార్పీఎస్ తాలూకా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి పాండు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగలవు ఉపేందర్ మాదిగ
- మార్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటానోళ్ల నరసింహ



**షాద్ నగర్ ప్రజా వాణి జులై 07:**ఫరూక్నగర్ మండల కిషన్ నగర్ గ్రామంలో MRPS జెండా పద్మశ్రీమంద కృష్ణ మాదిగ పుట్టినరోజు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా జరిగాయి.మాదిగల ఆత్మగౌరవం కోసం, ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు బొబ్బిలిపాడు, మండల ఇన్చార్జ్ జోకు భూషణ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సురేష్ మాదిగ నరుకుంటా మహేందర్ నరహరి దుస్కల్ గ్రామ అధ్యక్షులు లింగారం లక్ష్మయ్య అడ్వకేట్ విట్యాల రవి తోట్ల రమేష్ విట్యాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలి



**రాయికల్; జులై 07 (ప్రజావాణి):**పశువులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామంలోని తెల్లజాతి పశువుల్లో ముద్ద చర్మవ్యాధి లంపి స్కిన్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు 178 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశు వులకు వ్యాధులు రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి,పశు వైద్య సిబ్బంది మహమ్మద్ అజమ్ ఖాన్, పశు వైద్య గణాంక సహాయకులు, పాడి రైతులు సిరికొండ సాయికిరణ్,ఎల్లేటి రవికుమార్, ఊట్నూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని సింగిల్ విండో సీఈవో మామిడాల అశోక్ గుండెపోటుతో మృతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 7 (ప్రజావాణి):** మంథని సింగిల్ విండో (ప్రాథమిక సహకార పరపతి సంఘం) సీఈవో మామిడాల అశోక్ మంగళవారం గుండెపోటుతో కన్నుమూశారు. మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో గుండెపోటుకు గురికావడంతో ఆయనను హుటాహుటిన కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.పోతుకపల్లికి చెందిన అశోక్ కుటుంబం ఆయన తండ్రి సింగరేణి ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో స్థిరపడింది. గోదావరిఖనిలోనే విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన 2009లో ప్రాథమిక సహకార పరపతి సంఘం సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి రైతులకు, సభ్యులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.అశోక్ ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచరులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యం కలగాలని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.ఆయన అంత్యక్రియలు బుధవారం గోదావరిఖనిలోని గోదావరి నది తీరంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గురుపూజ ఎందుకు చేయాలి గురువు విశిష్టత, ఆరాధన వల్ల కలిగే అద్భుత ఫలితాలు!

జీవితంలో ఎవరికైనా గురువు అవసరం. అది విద్యార్థులకైనా, ఆధ్యాత్మిక సాధకులకైనా సరే! అందుకే మన సనాతన ధర్మం 'ఆచార్య దేవోభవ!' అంటూ తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుకే ఇచ్చింది. 'గురు బ్రహ్మ గురు విష్ణు గురుర్దేవో మహేశ్వరః' అంటూ త్రిమూర్తుల అంశయే గురువు అని నొక్కి వక్కాణించింది. వారంలో మిగిలిన ఆరు రోజుల ఎలా ఉన్నా గురువారం మాత్రం గురువును తప్పకుండా ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. ఈ కథనంలో అసలు గురువును ఎందుకు ఆరాధించాలి? గురువు ఆరాధనకు ఎందుకంతటి విశిష్టత అనే విషయాలు తెలుసుకుందాం.అజ్ఞాన తిమిరాన్ని తొలగించే వెలుగు గురువుభారతీయ సంస్కృతిలో 'గురువు' అనే పదానికి దైవంతో సమానమైన స్థానం ఉంది. జ్ఞానాన్ని ప్రసాదించి, అజ్ఞానమనే చీకటిని తొలగించి, జీవితానికి సరైన మార్గదర్శనం చేసేవారే గురువు. సంస్కృతంలో 'గు' అంటే అజ్ఞానం లేదా చీకటి, 'రు' అంటే దానిని తొలగించేవాడు అని అర్థం. శిష్యునిలోని అజ్ఞానాన్ని పోగొట్టేవాడే గురువు.త్రిమూర్తి స్వరూపం"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః" అనే శ్లోకం ప్రకారం, గురువు బ్రహ్మలా జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు విష్ణువులా రక్షిస్తాడు మహేశ్వరునిలా మనలోని అజ్ఞానాన్ని లయం చేస్తాడు.ప్రత్యక్ష దైవం

సామాన్య మానవులకు దైవం కనిపించదు. దైవ దర్శనం కావాలంటే ఎన్నో ఉపాసనలు చేయాలి. కఠినమైన తపస్సులు ఆచరించాలి. కానీ, రోజూ మనకు ప్రత్యక్షంగా కనిపించే దైవం గురువు. భగవంతుడిని చేరే మార్గాన్ని గురువే చూపిస్తాడు.గురువును ఎందుకు స్మరించాలి ?గురువు ఒక శిల్పి లాంటి వాడు. బండరాళ్లపై అందమైన శిల్పాలు చెక్కి వాటికి పూజార్హత కలిగించగల ప్రజ్ఞశాలి గురువు. ఓ మంచి గురువు మలచిన శిష్యులు సంస్కారవంతులై సమాజానికి ఉపయోగపడతారు. ఆ విధంగా సమాజసేవ చేస్తున్న గురువును ప్రతినిత్యం స్మరించుకోవడం మన కర్తవ్యం. ప్రత్యేకించి గురువుకు శ్రేష్టమైన గురువారం రోజు గురువును ప్రసన్నం చేసుకోవడానికి ఎలా పూజించాలో చూద్దాం.

గురువారం గురుపూజ ఎలా చేయాలి?

ఒక్కో కుటుంబంలో ఒక్కో గురువును ఆరాధించే సంప్రదాయం ఉంటుంది. ప్రతి గురువారం మీరు ఆరాధించే గురువును ప్రత్యేకంగా పూజించడం వలన నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక సమస్యలకు సులభమైన పరిష్కారం లభిస్తుంది.చదువులో విజయం కోసం




"చదువది ఎంతకల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న" అని భాస్కర శతక పద్యంలో వివరించినట్లుగా ఎన్ని చదువులు చదివినా, ఆ చదువుల సారం గ్రహించలేనప్పుడు ఆ చదువులు వ్యర్థం. గురువును పూజించడం వల్లనే చదువుల సారాన్ని గ్రహించగలిగే బుద్ధిబలం పెరుగుతుంది. అందుకోసం ప్రతి గురువారం గోవును పూజించడం, గోమాతకు గ్రాసం తినిపించడం మంచిది. ప్రతిరోజూ భగవద్గీత నుంచి ఒక్క శ్లోకాన్ని అయినా చదవడం మంచిది.వివాహంలో ఇబ్బందులా!జ్యోతిష్య శాస్త్రం ప్రకారం దేవ గురువు బృహస్పతి అనుగ్రహంతోనే జీవితంలో కళ్యాణ యోగం కలుగుతుంది. జాతకంలో గురువు అనుకూలత లేనప్పుడు ఇంటి గురువును గురువారం రోజు పూజించి, పూజామందిరంలో గురు యంత్రాన్ని స్థాపించాలి. గురువుకు ప్రీతికరమైన శెనగలు నానబెట్టి గోమాతకు తినిపించాలి. అలాగే పసుపు రంగు ప్రసాదాలు, వస్త్రాలు దానం చేయడం వలన గురువు అనుకూలత పెరిగి కళ్యాణ యోగం సిద్ధిస్తుంది.

ఆర్థిక బాధలుఆర్థిక సమస్యలు, ఋణబాధలతో సతమతమవుతున్న వారు గురువారం రోజు గురుచరిత్ర పారాయణ చేయడం, గురు దక్షిణామూర్తి స్తోత్రాలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రాలు పఠించడం వల్ల, పేదలకు అన్నదానం చేయడం వల్ల గురువు అనుకూలతతో ఆర్థిక సమస్యలు తొలగుతాయి.

విద్యాబుద్ధులు నేర్పించే గురువులను దైవంతో సమానంగా భావించి పూజించడం మన సంప్రదాయం. గురువు ఆవశ్యకత గ్రహించడం వల్లనే శ్రీరాముడు వశిష్టుని వద్ద, శ్రీకృష్ణుడు సాందీపుని వద్ద విద్య అభ్యసించారు. సాక్షాత్తు దైవ స్వరూపాలైన వారే గురువు వద్ద వినయంగా విద్య అభ్యసించి గురువు ఆవశ్యకతను లోకానికి తెలిపారు. అందుకే గురువును దైవం కన్నా మిన్న అని కూడా అన్నారు.గురువును గౌరవిద్దాం. గురువును పూజిద్దాం. శ్రీ గురుభ్యోనమముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ం విది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# సాంబ్రాణి ధూపం - జుట్టుకు కలిగే అద్భుత ప్రయోజనాలు ఇవే!

ఇప్పుడు తలస్నానం చేయగానే జుట్టు ఆరబెట్టుకోవడానికి హెయిర్ డ్రయర్లు, హీట్ స్టైలింగ్ టూల్స్ ఉన్నాయి. వాటివల్ల జుట్టు దెబ్బతిని హెయిర్?ఫాల్, చుండ్రు లాంటి సమస్యలు వస్తాయి. కానీ, ఒకప్పుడు ఇవేమీ లేకుండానే మన నానమ్మలు, అమ్మమ్మలు తమ జుట్టు ఎంతో ఆరోగ్యంగా, నల్లగా, ఒత్తుగా ఉండేది. ఆ రోజుల్లో ఎలాంటి బ్యూటీ ప్రొడక్ట్స్ లేకుండానే వాళ్లు పాటించిన అద్భుతమైన సహజపద్ధతి ఏంటంటే, తలస్నానం చేశాక జుట్టుకు సాంబ్రాణి ధూపం వేసుకోవడం. ఇలా చేయడం వల్ల తడి జుట్టును ఆరబెట్టడానికి మాత్రమే కాదు, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందట. ఈ క్రమంలో తలస్నానం చేశాక సాంబ్రాణి ధూపం వేసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారాల్లో సాంబ్రాణి ధూపం ఒకటి. ఇంట్లో ధూపం వేయటం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నమ్మేవారు. చిన్న పిల్లల ఆరోగ్యం నుంచి ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా, సువాసన భరితంగా మార్చుకునేందుకు ఈ సాంబ్రాణి ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో వర్షాకాలంలో వాతావరణం తేమగా, చల్లగా ఉంటుంది. ఇలాంటప్పుడు జుట్టుకు సాంబ్రాణి ధూపం వేస్తే ఆరోగ్య సమస్యలు దరికి చేరవని పెద్దలు చెబుతుంటారు.కళ్ల కింద డార్క్? సర్కిల్స్? వచ్చాయా? - ఈ టిప్స్ పాటిస్తే బెటర్ అంటున్న ఎక్స్?పర్ట్స్?!



తేమను తొలగించడానికి : వర్షాకాలంలో గాలిలో తేమవల్ల తలస్నానం చేసిన తర్వాత జుట్టు త్వరగా ఆరదు. దీంతో మాడు మీద ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చుండ్రు వచ్చే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో సాంబ్రాణి ధూపం వేసుకోవడం వల్ల జుట్టులోని తేమను పీల్చుకుని, తలను పొడిగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఈ ధూపంలో వేప, తులసి లాంటి మూలికలను వాడటం వల్ల యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు మాడుకు పుష్కలంగా అందుతాయి. ఈ పొగ తలకు తగలగానే మురికి, చెమట, బ్యాక్టీరియా పూర్తిగా నశించిపోతాయి. అంతేకాదు, సాంబ్రాణి పొగలోని మృదువైన వేడి వల్ల తలలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది కుదుళ్లకు బలాన్ని ఇచ్చి, జుట్టు రాలడానికి తగ్గిస్తుంది.

దుర్వాసన దూరం : వానలో తడవడం లేదా తల సరిగ్గా ఆరకపోవడం వల్ల వచ్చే దుర్వాసనను సాంబ్రాణి పొగ పోగొడుతుంది. ఇది సహజ పర్ఫ్యూమ్?లా పనిచేసి, కురులకు మంచి సువాసనను ఇస్తుంది. అంతేకాదు, మెదడును శాంతపరుస్తుంది. వానాకాలం చికాకుగా అనిపించే మూడ్?ను మార్చి, రిలాక్సేషన్?ను ఇస్తుంది. పైగా, సాంబ్రాణికి యాంటీ సెప్టిక్ గుణాలు ఎక్కువ. ఇవి తల మీద దురదను తగ్గించి, కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి.అతిగా వాడితే అనర్థమే : సాంబ్రాణి ధూపం వేసుకునే పద్ధతి జుట్టుకు ఎంతో మంచిదే అయినా, దీన్ని రోజూ అదే పనిలా చేయకూడదు. ఎందుకంటే, దీని నుంచి వచ్చే పొగను మరీ ఎక్కువగా పీల్చడం ఊపిరితిత్తులకు అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. అందుకే, దీన్ని వారానికి ఒకసారి లేదా నెలకు రెండుసార్లు మాత్రమే వేసుకోవాలని సూచిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టీనేజర్ల ఆలోచనలను పేరెంట్స్ - తల్లిదండ్రుల ప్రేమను పిల్లలు అర్థం చేసుకుంటే అన్నీ హ్యాపీడేసే!



టీనేజీలో ఉన్న పిల్లలు .. రెక్కలు తొడుకున్న పక్షుల్లా, రంగు రంగుల సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా తమ లోకంలో విహరించాలనుకుంటున్నారు. దీంతో నిన్నటి వరకూ తమ చాటున పెరిగిన వాళ్ల వ్యవహారశైలి తల్లిదండ్రులకు ఓ పట్టాన మింగుడుపడదు. అలాగని తప్పంతా ఒకరిదే అనుకోవద్దంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్యకు పరిష్కారం తెలియాలంటే ఇరువర్గాలూ అర్థం చేసుకోవాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి,అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పేరెంట్స్ గమనించండి :వాదించకండి : పిల్లల్ని దారికి తెచ్చుకోవడానికి మొండితనం వద్దంటున్నారు నిపుణులు. వాదనలకు అసలే దిగొద్దట. వాళ్లేం చెబుతున్నారో వినడానికి మీరు సిద్ధంగా ఉండాలని చెబుతున్నారు. ఏదైనా విషయాన్ని ముక్కు సూటిగా కుదరదంటే కుదరదని చెప్పవద్దని సూచిస్తున్నారు. ఒకవేళ మీకు ఇష్టం లేకపోతే కొన్నాళ్లు వాయిదా వేయామని చెప్పాలట. అవసరమైతే కొన్ని షరతులతో ఒప్పుకోమని సలహా ఇస్తున్నారు. ఒప్పుకొంటే అందుకు వారిపై ఉన్న ప్రేమే కారణమని వారికి అర్థమయ్యే విధంగా వ్యవహరించాలట.

బలవంతంగా వద్దు : పిల్లలతో ఏదైనా పనిని బలవంతంగా చేయించాలనుకునే కొద్దీ మరింతగా ప్రతిఘటిస్తారట. అలాగని వదిలేయమని కాదు. నెమ్మదిగా నచ్చజెప్పామంటున్నారు నిపుణులు. ఎందుకు ఇష్టపడటం లేదో తెలుసుకోమని చెబుతున్నారు. ఆ పనిలో అలవాటు పడే వరకూ మీరు తోడుగా ఉండమని సలహా ఇస్తున్నారు. ఎక్కడైనా తగ్గాల్సి వస్తే మీరే ముందుకు రావాలని పేర్కొంటున్నారు. అలాగైనా మీకు వారిపై ఉన్న ప్రేమని అర్థం చేసుకుంటారట.

వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు - ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చట!

ప్రత్యామ్నాయాలు ఇవ్వండి : ఎదిగే పిల్లలు, అభిప్రాయాలు, తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అలా కాకుండా ప్రతి పనిలోనూ ఇలా చేయి, అలా చేయి అని చెబుతుంటే అయిష్టత పెంచుకుంటారని హెచ్చరిస్తున్నారు. ఆ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించడం లేదా వాళ్లకి నచ్చినట్లు చేయడం లాంటివి చేస్తారని తెలియజేస్తున్నారు. అందుకే, ప్రతి పనికీ కొన్ని ప్రత్యామ్నాయాలు ఇస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. వారికి ఆప్షన్ ఇచ్చినట్లూ ఉంటుందని సలహా ఇస్తున్నారు. దీంతో మీరు కోరుకున్నదీ జరుగుతుందట.అజమాయిషీ వద్దు : అజమాయిషీ చేయడం వల్ల తమ ఆలోచనలకి, ఇష్టాయిష్టాలకు మీరు అడ్డుపడుతున్నారని పిల్లలు భ్రమపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అలా కాకుండా, ఓ ఫ్రెండ్?గా వారితో గడపాలని సూచిస్తున్నారు. అప్పుడే, మనసు విప్పి మాట్లాడతారని తెలియజేస్తున్నారు. ఏదైనా వారికి అదే పనిగా ఉపన్యాసంలా కాకుండా సలహాలు, సూచనలు ఇస్తున్నట్లే ఏ విషయమైనా చెప్పాలని సలహా ఇస్తున్నారు. ఇంట్లో పనులు లేదా ఉద్యోగం రీత్యా మీరు టైం లేకున్నా.. రోజులో కొంత సమయం వాళ్లకు కేటాయించామంటున్నారు. ఇది మీ మధ్య బంధాన్ని బలపరుస్తుందని వివరిస్తున్నారు. పిల్లలూ ఆలోచించండి :ఆ ఉద్దేశం తెలుసుకోండి : పేరెంట్స్ అనుభవంతో చెబుతారు. సలహాలు ఇవ్వడం, ఆంక్షలు పెట్టడం వెనుక ఉద్దేశం మీ సంక్షేమమే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వాళ్లేం చెబుతున్నారో ఓ సారి వినాలంటున్నారు. వారి బాధ, ఆందోళనల్ని అర్థం చేసుకోమని పేర్కొంటున్నారు. ఆ తర్వాత వాళ్లకు ఏం చెప్పాలి? ఎలాంటి భరోసా ఇవ్వాలనేది మీకే తెలుస్తుందని వివరిస్తున్నారు.ఉక్రోషం వద్దు : అనుకున్నది సాధించాలనే పంతం ఉండటం మంచిదే. కానీ, ఈ ఉక్రోషం కాస్తా కోపంగా మారితే.. మాటలే తూటాలవుతాయంటున్నారు నిపుణులు. ఆ ఒత్తిడిలో ఎదుటివారు నొచ్చుకునేలా దూసుకెళ్తాయని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదిరించడం, వాదించడం వల్ల సమస్య మరింత పెద్దది అవుతుందని పేర్కొంటున్నారు. మీరు చెప్పాలనుకున్న విషయం ఏదైనా శాంతంగా చెప్పామని సూచిస్తున్నారు. మీరు కోరింది ఏదైనా ఇప్పుడే కావాలని తెలియజేస్తున్నారు. ఈ రోజే చేయాలని అనొద్దట. వారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నారు. మీరు టైం తీసుకోమంటున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పితే.. కచ్చితంగా మిమ్మల్ని అర్థం చేసుకుంటారట.స్పష్టంగా చెప్పండి : మీ మనసులో వంద కోరికలు, ఆలోచనలు ఉండొచ్చు. వాటిని లోపలే ఉంచుకుని బయటికి మాత్రం వేరే విషయాలపై గొడవపడటం వల్ల ఉపయోగం ఉండదంటున్నారు నిపుణులు. మీరేం అనుకుంటున్నారో వారితో ధైర్యంగా చెప్పామని చెబుతున్నారు. అంతేకాదు, ఆ పని చేయడం వల్ల మీ హద్దుల్ని మరిచిపోననే విషయంలో వారికి భరోసా ఇవ్వమంటున్నారు. అప్పుడు వాళ్లూ మిమ్మల్ని నమ్ముతారని వివరిస్తున్నారు.రాజీ పడాల్సిందే : పేరెంట్స్, టీనేజర్లు ఇద్దరూ కొన్నిసార్లు రాజీ పడాలంటున్నారు నిపుణులు. ఎలాగంటే, ఫ్రెండ్స్?తో ఎక్కువ సమయం గడపాలనుకుంటే.. పేరెంట్స్ పెట్టిన సమయ పరిమితిని అంగీకరించాలని సలహా ఇస్తున్నారు. ఎలాంటి బంధంలోనైనా సర్దుకుపోయినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంటున్నారు. సలహా తీసుకోండి : ప్రతి సమస్యనూ మేమే పరిష్కరించుకోగలమని అనుకోవద్దంటున్నారు నిపుణులు. కొన్నింటికి అనుభవం అవసరమని చెబుతున్నారు. అందుకే, కష్టాన్ని, ఇబ్బందుల్ని మనసులో పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. అమ్మానాన్నలతో మనసు విప్పి మాట్లాడటం, సలహా తీసుకోవడం మంచిదట.టీనేజీ పిల్లలు స్వతంత్రంగా ఉండాలనుకోవడం, ఫ్రెండ్స్?తో గడపాలనుకోవడం సర్వసాధారణం. ఆ మార్పుని పేరెంట్స్? గుర్తించడమే కాదు, అంగీకరించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ పిల్లలు చేసే పనులు మీకు నచ్చకపోవచ్చట. కానీ, అవి హానికరం కానంత వరకూ చూసి చూడనట్లు వదిలేయడమే మేలని చెబుతున్నారు. అదే సమయంలో పొరపాటు జరిగినా సరే, పిల్లలు వచ్చి చెప్పుకొనే కమ్యూనికేషన్ మీ మధ్య ఉండాలని సూచిస్తున్నారు. అలాగే, పిల్లలు కూడా ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ వయసులో ఉత్సాహం, ఉద్రేకం అన్నీ ఎక్కువగానే ఉంటాయట. మీరు చేసే పని ఏదైనా సరే.. మీ కల్చర్, విలువలు, కుటుంబ పరిస్థితులకి సరిపడుతుందా? మీ ఫ్యామిలీ అంగీకరిస్తుందా అన్నది ఆలోచించుకోవాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇతరుల్లా మీరు ఉండాలనుకోవడం, పీర్ ప్రెజర్?లో పడి ఎదుటి వారిలా మీరూ ఉండాలని ప్రయత్నించడం మంచిది కాదని తెలియజేస్తున్నారు. ఏ సమస్య ఉన్న పేరెంట్స్?తో చెబితే సరిపోతుందని సూచిస్తున్నారు. వాళ్లు అర్థం చేసుకోవడం లేదనిపిస్తే అవసరాన్ని బట్టి మానసిక నిపుణుల సాయం తీసుకోవడం మంచిదట.

# శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!

దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేధ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.



ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.

శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.

ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.

అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.

అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి అనుగ్రహానికి సులభంగా పాత్రులు అవ్వండి అని చెబుతున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

# పాలమూరుపై కరీంనగర్ విజయం



కరీంనగర్ డైమండ్స్ తెలంగాణ టీ20 (టీజీ20) లీగ్–2026 తొలి సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. తప్పక గెలవాల్సిన కీలక మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్‌పై 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టాప్–4లో తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన కరీంనగర్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. టాస్ గెలిచిన పాలమూరు స్ట్రైకర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ ప్రారంభించిన కరీంనగర్ డైమండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. జట్టు కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ మరోసారి అసాధారణ ఇన్నింగ్స్ ఆడి జట్టుకు భారీ స్కోరు అందించాడు. కేవలం 58 బంతుల్లో 11 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 109 పరుగులు చేసి ఈ సీజన్‌లో తన రెండో శతకాన్ని నమోదు చేశాడు. తన్మయ్‌కు ఓపెనర్ సాత్విక్ రెడ్డి మంచి సహకారం అందించాడు. 22 బంతుల్లో 32 పరుగులు చేసి జట్టుకు వేగవంతమైన ఆరంభం ఇచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో నిశాంత్ రెడ్డి బౌలింగ్‌లో వరుసగా ఐదు ఫోర్లు బాదడం విశేషం. అనంతరం చందన్ సహాని 16 పరుగులు, హెచ్‌కే సింహ 15 పరుగులు, రాహుల్ రాదేశ్ 10 పరుగులు చేశారు. చివర్లో నారాయణ తేజ ఎనిమిది బంతుల్లోనే 23 పరుగులతో మెరుపులు మెరిపించి స్కోరును 216కు చేర్చాడు. పాలమూరు బౌలర్లలో అశ్వద్ రాజీవ్ రెండు వికెట్లు పడగొట్టగా, రిషభ్ బిస్లాస్, మహ్మద్ అఫ్రిది, నిశాంత్ రెడ్డి తలో వికెట్ సాధించారు. 217 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాలమూరు స్ట్రైకర్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. కరీంనగర్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొడుతూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. టాప్ ఆర్డర్ పూర్తిగా విఫలమవడంతో పాలమూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 143 పరుగులకే పరిమితమైంది. ఒకవైపు వికెట్లు పడుతున్నా సంహిత్ రెడ్డి మాత్రం చివరి వరకు పోరాడాడు. అతడు అజేయంగా 67 పరుగులు చేసినా జట్టును విజయానికి చేర్చలేకపోయాడు. మిగిలిన బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో పాలమూరు భారీ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. కరీంనగర్ బౌలింగ్‌లో రత్లావత్ దినేశ్, శుభం శర్మ చెరో మూడు వికెట్లు తీసి పాలమూరు బ్యాటింగ్‌ను కుప్పకూల్చారు. నారాయణ తేజ, ఆశిష్ శ్రీవాస్తవ్ తలో వికెట్ సాధించి విజయాన్ని మరింత సులభం చేశారు. ఈ విజయంతో కరీంనగర్ డైమండ్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో చివరి మ్యాచ్‌ను విజయంతో ముగించిన జట్టు నాకౌట్ పోరుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవుతోంది. కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ అద్భుత ఫామ్, బౌలర్ల సమష్టి ప్రదర్శన కరీంనగర్‌కు ప్రధాన బలంగా మారాయి. ఇప్పటికే హైదరాబాద్ ఈ–చాంపియన్స్ ఏడింట ఏడూ విజయాలతో 14 పాయింట్లు సాధించి పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకుంది. ఖమ్మం ఏసెస్ కూడా ఐదు విజయాలతో నాకౌట్ దశకు చేరింది. కరీంనగర్ విజయంతో మరో ప్లే ఆఫ్స్ స్థానం ఖరారవగా, చివరి బెర్తు కోసం మిగిలిన జట్ల మధ్య పోటీ కొనసాగుతోంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో సమష్టిగా రాణించిన కరీంనగర్ డైమండ్స్, తొలి టీజీ20 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి టైటిల్ రేసులో బలమైన పోటీదారుగా నిలిచింది. కెప్టెన్ తన్మయ్ అగర్వాల్ శతకం, బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శన ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

# సంజు శాంసన్‌ను పక్కన పెట్టేసిన సెలెక్టర్లు

- మళ్లీ అదే తప్పు చేస్తున్నారని మహ్మద్ కైఫ్ ఆగ్రహం



టీ20 ప్రపంచ కప్ తర్వాత భారత జట్టు వరుస వైఫల్యాలతో గెలుపు రుచి చూడలేకపోతోంది. ఐర్లాండ్‌తో సిరీస్ ఓటమి, ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్ రద్దు కాగా, రెండో టీ20లోనూ టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ క్రమంలో, ఐర్లాండ్ పర్యటన నుంచి పేలవ ప్రదర్శన కనబరుస్తున్న స్టార్ ఓపెనర్ సంజు శాంసన్‌ను రెండో టీ20తో పాటు త్వరలో జరగబోయే జింబాబ్వే పర్యటన నుంచి కూడా తప్పించడం అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. శాంసన్ స్థానంలో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి జట్టులో అవకాశం కల్పించారు. సంజు శాంసన్ తొలగింపుపై టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ స్పందిస్తూ సెలెక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత టీ20 ప్రపంచ కప్‌లో చేసిన తప్పునే మేనేజ్‌మెంట్ మళ్లీ పునరావృతం చేస్తోందని విమర్శించాడు. టాపార్డర్‌లో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ ఎడమచేతి వాటం బ్యాటర్లే కావడం వల్ల ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లను దించి వికెట్లు తీసే ప్రమాదం ఉందన్నాడు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా టాపార్డర్‌లో తప్పనిసరిగా రైట్, లెఫ్ట్ హ్యాండ్ కాంబినేషన్ ఉండాలని, శాంసన్ వంటి అనుభవజ్ఞుడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఇంగ్లండ్ 1–0 ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో, నేడు నాటింగ్‌హామ్ వేదికగా జరగనున్న మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లో 14 పరుగులకే ఔటైన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ కీలక మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# మూడు ఓటములకే ఇంతలా విమర్శలా..?

**- టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్**



టీ20 ఫార్మాట్‌లో వరల్డ్ ఛాంపియన్ టీమిండియా వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన భారత్.. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లోనూ శుభారంభం అందుకోలేకపోయింది. వర్షంతో తొలి మ్యాచ్ రద్దవ్వగా.. రెండో టీ20లో ఓటమిపాలైంది. దాంతో భారత జట్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం నాటింగ్‌హామ్ వేదికగా మూడో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్.. విమర్శలను తప్పుబట్టాడు. కేవలం మూడు పరాజయాలకే ఇంతాలా విమర్శలు చేయడం సరికాదన్నాడు. ప్రస్తుతం భారత జట్టు ట్రాన్సిషన్ ఫేస్‌లో ఉందని, కొత్త కెప్టెన్, యువ ఆటగాళ్లు జట్టులోకి వచ్చారని తెలిపాడు. 'గత రెండేళ్లుగా భారత్ టీ20 జట్టు అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఒక్క సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, ప్రపంచకప్ వంటి ప్రతిష్టాత్మకపై టోర్నీల్లో విజేతగా నిలిచింది. ఆ విజయాలు సాధించినప్పుడు ఆకాశానికెత్తిన వారే.. ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోగానే విమర్శలు చేస్తున్నారు. ఇది సరికాదు. ఆటలో గెలుపోటములు సహజం. భారత జట్టు ప్రస్తుతం పరివర్తనా దశలో ఉంది. జట్టు పునర్నిర్మాణం జరుగుతుంది. జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2028 టోర్నీని దృష్టిలో ఉంచుకుని జట్టును నిర్మిస్తున్నాం. ఈ క్రమంలోనే యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు కల్పిస్తున్నాం. ఇలాంటి మార్పుల సమయంలో కొన్ని ఓటములు ఎదురవ్వడం సహజం. హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా ఆటగాళ్లను సిద్ధం చేస్తున్నాం. టీ20ల్లో పేస్ ఆల్‌రౌండర్‌ను ఆరో బౌలర్‌గా పరిగణిస్తే వారు కీలక పాత్ర పోషిస్తారు. ఎక్కువ మంది యువ ఆటగాళ్లు ఉన్నప్పుడు 15 మందికీ ఆడే అవకాశం దక్కకపోవచ్చు. కనీసం జట్టుతో పాటు ఉండటం వల్ల వారు ఆ వాతావరణానికి అలవాటు పడుతారు.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1–0తో వెనుకంజలో నిలిచింది. తొలి మ్యాచ్ వర్షంతో రద్దవ్వగా.. రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలిచింది. ఈ సిరీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు కీలకం.

# ఫిఫా ప్రపంచ కప్ 2026లో ముగిసిన పోర్చుగల్ కథ

- ప్రీ క్వార్టర్స్‌లో 1-0తో పోర్చుగల్ పై స్పెయిన్ గెలుపు



అమెరికా వేదికగా జరుగుతున్న ఫిఫా ప్రపంచ కప్ 2026లో పోర్చుగల్ కథ ముగిసింది. ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరు పొందిన క్రిస్టియానో రొనాల్డో తన చివరి ప్రపంచ కప్ మ్యాచ్‌ను ఓటమితో ముగించాడు. స్పెయిన్‌తో జరిగిన ప్రీ క్వార్టర్ మ్యాచులో పోర్చుగల్.. 1–0 తేడాతో ఓటమి పాలైంది. ఈ విజయంతో స్పెయిన్ క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. పోర్చుగల్ మాత్రం టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక 2 దశాబ్దాలకు పైగా తన ఆటతో మంత్రముగ్ధులను చేసిన రొనాల్డో.. తన చివరి మ్యాచ్ ముగిసిన తర్వాత భావోద్వేగానికి గురై కంటతడి పెట్టాడు. పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో.. 2006లో తొలిసారి ఫిఫా వరల్డ్ కప్ ఆడాడు. ఇక ఫిఫా ప్రపంచకప్ 2026 తనకు చివరి టోర్నీ అని రొనాల్డో ఇది వరకే ప్రకటించాడు. కానీ తన జట్టును మరోసారి క్వార్టర్ ఫైనల్‌కు తీసుకెళ్లాలన్న అతడి ఆశలు నెరవేరలేదు. స్పెయిన్ మికెల్ మెరినో చేసిన ఏకైక గోల్ .. స్పెయిన్ విజయాన్ని, పోర్చుగల్ నిష్క్రమణను ఖాయం చేసింది. కాగా స్పెయిన్.. 2010లో ఫిఫా ప్రపంచకప్ టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత ఒక్కసారి కూడా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకోలేదు. కానీ 16 ఏళ్ల తర్వాత మళ్లీ క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. స్పెయిన్ క్వార్టర్ ఫైనల్‌లో బెల్జియంతో తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఈ మ్యాచ్‌తో స్పెయిన్ వరుసగా ఆరు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులకు గోల్ చేసే అవకాశమే ఇవ్వకుండా కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇటలీ (1990), స్విట్జర్లాండ్ (2006–10) పేరిట ఉన్న ఐదు వరుస క్లీన్ షీట్‌ల రికార్డును ఆ జట్టు అధిగమించింది. గోల్ కీపర్ ఉనై సిమోన్ వ్యక్తిగతంగానూ అరుదైన ఘనత సాధించాడు. వరుసగా 609 నిమిషాల పాటు గోల్ ఇవ్వకుండా నిలిచి ప్రపంచ కప్ చరిత్రలో కొత్త రికార్డు నెలకొల్పాడు. గతంలో ఇటలీ దిగ్గజ గోల్ కీపర్ వాల్టర్ జెంగా పేరిట ఉన్న 517 నిమిషాల రికార్డును అతడు బ్రేక్ చేశాడు. ఇక 41 ఏళ్ల రొనాల్డో.. అరుదైన రికార్డు సాధించాడు. ఆరు ప్రపంచకప్‌లు ఆడిన ఇతడు.. అన్నింట్లోనూ గోల్ చేసిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. తాజా టోర్నీలో అతడు మూడు గోల్స్ చేశాడు. ఆరు సార్లు ప్రపంచకప్ ఆడినా.. రొనాల్డో మాత్రం ట్రోఫీ అందుకోలేకపోయాడు. తన డెబ్యూ ప్రపంచకప్ అయిన 2006లో రొనాల్డో జట్టు సెమీస్ వరకూ చేరింది. ఇదే అతడి కెరీర్‌లో బెస్ట్. మొత్తంగా ప్రపంచకప్‌లో అతడు 27 మ్యాచులలో 11 గోల్స్ చేశాడు.

# టీమిండియా హెడ్‌కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్..!

**- జింబాబ్వే టూర్‌కు హెడ్‌కోచ్ మార్పు**

టీమిండియా టీ20 జట్టు త్వరలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందుకోసం భారత సెలక్షన్ కమిటీ.. 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే ఈ టీమ్‌తో పాటు వెళ్లే కోచింగ్ స్టాఫ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. జింబాబ్వే పర్యటనకు ప్రస్తుత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వెళ్లడం లేదట. గంభీర్ స్థానంలో టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుతం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' చీఫ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక హెడ్ కోచ్‌గా బాధ్యతలు వహించనున్నాడని సమాచారం. భారత క్రికెట్ జట్టు రాబోయే రోజుల్లో వరుస అంతర్జాతీయ సిరీస్‌లతో బిజీగా ఉండనుంది. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్ 2027కు సన్నద్ధం అవడంలో భాగంగా.. ప్రణాళికలు రచిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో గంభీర్‌కు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. అతడితో పాటు ఇతర కోచింగ్ సిబ్బంది కూడా జింబాబ్వే పర్యటనకు వెళ్లరని సమాచారం. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. టీ20 సిరీస్ ఆడుతోంది. ఇది పూర్తయిన తర్వాత వన్డే సిరీస్ ఉంటుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు విశ్రాంతినిస్తూ, పనిభారాన్ని తగ్గించేందుకు గానూ ఈ పర్యటన బాధ్యతలను లక్ష్మణ్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. జింబాబ్వే పర్యటనతో పాటు ఈ ఏడాది సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్‌లో జరిగే ఏషియన్ గేమ్స్ 2026లో కూడా భారత జట్టుకు వీవీఎస్ లక్ష్మణ్ హెడ్‌కోచ్‌గా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే ఏషియన్ గేమ్స్ సమయంలో భారత సీనియర్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తుంది. రెండు సిరీస్‌లు ఒకేసారి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జులై 23, 25, 26 తేదీల్లో భారత్, జింబాబ్వే మధ్య మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. జింబాబ్వే పర్యటనకు భారత టీ20 జట్టు ఇదే..శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్)

# భారత్‌తో వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టు ప్రకటన

ఈ నెలలో భారత్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో ఓ కొత్త ఆటగాడికి తొలిసారిగా అవకాశం కల్పించారు. ససెక్స్ యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ ను ఈ సిరీస్ కు ఎంపిక చేశారు. టెస్టుల్లో రాణించిన ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్‌కు కూడా తొలిసారిగా వన్డే జట్టు నుంచి పిలుపు అందింది. మరోవైపు, స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి 50 ఓవర్ల జట్టులోకి రావడం ఇంగ్లండ్‌కు బలాన్నిచ్చింది. 2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఇంగ్లండ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 21 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన జేమ్స్ కోల్స్‌ను దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తుండటంతో జట్టులోకి తీసుకున్నారు. అతనితో పాటు లియామ్ డాసన్‌ను కూడా ఎంపిక చేయడం ద్వారా స్పిన్ బౌలింగ్ వనరులను పటిష్టం చేసుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది. టెస్టుల్లో మంచి ప్రదర్శన కనబర్చినందుకు జోష్ టంగ్‌కు వన్డేల్లో అవకాశం దక్కింది. గాయాల నుంచి కోలుకున్న గస్ అట్కిన్‌సన్, సాకిబ్ మహమూద్ కూడా తిరిగి జట్టులో చేరారు. గాయాల కారణంగా బ్రైడన్ కార్స్, జేమీ ఓవర్టన్ ఈ సిరీస్‌కు దూరమయ్యారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్న ఈ జట్టులో జోస్ బట్లర్, జో రూట్, బెన్ డకెట్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు, ఈ సిరీస్ కోసం భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి కీలక ఆటగాళ్లు ఆడనున్నారు. జులై 14న ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డే జరగనుండగా, 16న కార్డిఫ్, 19న లార్డ్స్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లు జరుగుతాయి.ఇంగ్లండ్ వన్డే జట్టు:హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జో రూట్, విల్ జాక్స్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జాకబ్ బెథెల్, శామ్ కరన్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్‌సన్, టామ్ బాంటన్, జేమ్స్ కోల్స్, లియామ్



డాసన్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.

బుధవారం, జూలై 08, 2026 | మన ప్రజావాణి తెలుగు దినపత్రిక



# రాజకీయాల్లోకి ధనుష్? ..

## జెండా ఆవిష్కరించిన అభిమానులు!



తమిళనాడు రాజకీయాల్లో కోలీవుడ్ దళపతి విజయ్ సృష్టించిన సంచలన విజయం... ఇప్పుడు ద్రవిడ రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసింది. రాజకీయాల్లోకి ప్రవేశించిన తొలిసారే ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి, విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. కమల్ హాసన్ వంటి మహామహులకే సాధ్యం కాని ఈ రాజకీయ అద్భుతాన్ని విజయ్ సాకారం చేయడంతో, ఇప్పుడు కోలీవుడ్‌లోని మరికొందరు స్టార్స్ అటువైపు అడుగులు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా త్వరలోనే రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారనే ప్రచారం తమిళనాట జోరుగా సాగుతోంది. తాజాగా ధనుష్ అభిమాన సంఘం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఒక అధికారిక జెండాను ఆవిష్కరించడం హాట్ టాపిక్‌గా మారింది. కేవలం జెండా రూపకల్పనకే పరిమితం కాకుండా, తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని అభిమాన సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. ఇది పక్కా పొలిటికల్ స్కెచ్‌తోనే జరుగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి విజయ్ బాటలోనే ధనుష్ కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల సమయానికి పూర్తి ప్రణాళికతో పక్కాగా బరిలోకి దిగుతారని కోలీవుడ్ వర్గాల్లో గట్టి చర్చ నడుస్తోంది. మరోవైపు, తన పొలిటికల్ ఎంట్రీపై సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో ఇంత పెద్ద ఎత్తున ఊహాగానాలు వస్తున్నప్పటికీ... హీరో ధనుష్ వైపు నుంచి గానీ, ఆయన పీఆర్ టీమ్ నుంచి గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం గమనార్హం.



# నా అండాలు దాచుకున్నా : నటి కృతి సనన్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక కీలకమైన, స్ఫూర్తిదాయకమైన విషయాన్ని వెల్లడించారు. కెరీర్‌లో 'మిమి', 'క్రూ', 'బరేలీ కి బర్ఫీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దూసుకుపోతున్న ఆమె.. పెళ్లి, పిల్లల విషయంలో మహిళలు ఎదుర్కొనే సామాజిక, వయసు సంబంధిత ఒత్తిడిని అధిగమించేందుకు తాను కొన్ని సంవత్సరాల క్రితమే తన అండాలను ఫ్రీజ్ (జుస్త్రస్త్ర ఖీతీవవఓఱఅస్త్ర) చేయించుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తన జీవితాన్ని తనకు నచ్చినట్లుగా, ఎలాంటి టైమ్‌లైన్ ఒత్తిడి లేకుండా జీవించే స్వేచ్ఛను పొందానని ఆమె పేర్కొన్నారు. ఇటీవల 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' వ్యవస్థాపకురాలు కరిష్మా మెహతాతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో కృతి ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మహిళలు ఎదుర్కొనే 'బయోలాజికల్ క్లాక్' సమస్య గురించి హోస్ట్ ప్రశ్నించగా, కృతి స్పందిస్తూ.. "నిజాయతీగా చెప్పాలంటే, నేను నా అండాలను ఫ్రీజ్ చేయించుకున్నాను. పెళ్లి ఇప్పుడే చేసుకోవాలి, పిల్లల్ని ఇప్పుడే కనాలి అనే ఒత్తిడికి నేను లోనవ్వాలని అనుకోలేదు. వివాహం అయినా, పిల్లలైనా సరే.. మనసులోంచి రావాలి కానీ, ఎవరో చెప్పారని, వయసు అయిపోతోందని కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ సదుపాయం అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చని, కానీ తాను ఆ ఖర్చు భరించగలిగినందుకు అదృష్టవంతురాలినని ఆమె అన్నారు. ఈ ప్రక్రియను ఎప్పుడు పూర్తి చేశారనే విషయాన్ని కూడా కృతి వివరించారు. జాతీయ అవార్డు సాధించిపెట్టిన 'మిమి' సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరగాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "ఆ సినిమా కోసం బరువు పెరగడానికి నాకు రెండు నెలల సమయం దొరికింది. షూటింగ్ లేదు. అప్పుడే ఈ ప్రక్రియ గురించి ఒకరు నాకు సలహా ఇచ్చారు. ఇది మహిళలు తమకు తాము ఇచ్చుకునే ఉత్తమ బహుమతి అని చెప్పారు. పైగా 'మిమి' సినిమా సరోగసీ నేపథ్యంతో కూడుకున్నది కావడంతో, ఆ సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం సరైనదనిపించింది" అని కృతి గుర్తుచేసుకున్నారు.

# వేగం అందుకున్న వెంకీ-అనిల్ సినిమా..

## సెట్స్‌లోకి వెంకటేశ్

వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కలిసి నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేగం అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కీలక షెడ్యూల్ ప్రారంభమైంది. దీంట్లో పాల్గొనేందుకు వెంకటేశ్ తాజాగా సెట్స్‌లో అడుగుపెట్టారు.

ప్రస్తుతం ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ ఎపిసోడ్లలో వెంకటేశ్‌తో పాటు నందమూరి కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొంటున్నారు. ఇటీవల కల్యాణ్‌రామ్ పుట్టినరోజును చిత్రబృందం సెట్స్‌లోనే జరుపుకొంది. అదే సందర్భంగా సినిమాలో ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి, 2027 సంక్రాంతికి సినిమా విడుదల కానుందని ప్రకటించింది.

ఇటీవల ఈ సినిమా పేరుతో నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో నిర్మాతలు హెచ్చరిక జారీ చేశారు. అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వచ్చే ప్రకటనలను మాత్రమే నమ్మాలని, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని స్పష్టం చేశారు.

కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.



వెంకటేశ్‌తో అనిల్ రావిపూడికి ఇది ఐదో సినిమా. ఇప్పటికే 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి విజయాల తర్వాత మరోసారి ఇద్దరూ చేతులు కలిపారు. కల్యాణ్‌రామ్‌తో అనిల్‌కు ఇది రెండో చిత్రం. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'పటాస్' మంచి విజయం సాధించింది.

ఈ చిత్రాన్ని అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే కుటుంబ వినోద కథగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. హాస్యం, భావోద్వేగాలు, వినోదానికి సమాన ప్రాధాన్యం ఉండేలా అనిల్ రావిపూడి తన శైలిలో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

# ముఖాలు మారినా పద్ధతులు మారలేదు

## : 'అమ్మ'కు రేవతి, పద్మప్రియ రాజీనామా!



మలయాళ సినీ తారల సంఘం 'అమ్మ'లో సంక్షోభం మరింత ముదిరింది. జస్టిస్ హేమా కమిటీ నివేదిక వెలువడిన తర్వాత చెలరేగిన వివాదాల నేపథ్యంలో అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్, ఆయన కార్యవర్గం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 'అమ్మ'కు తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు సృష్టిస్తూ నటి శ్వేతా మీనన్ బాధ్యతలు చేపట్టారు. అయితే, తాజాగా జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమె కమిటీపై కూడా పలు ఆరోపణలు రావడంతో శ్వేతా మీనన్‌తో పాటు మొత్తం కార్యవర్గం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. ఈ తీవ్ర అనిశ్చితి మధ్య, పరిశ్రమలోని సీనియర్ నటీమణులు రేవతి, పద్మప్రియ సైతం 'అమ్మ' ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం మలయాళ చిత్రసీమలో సంచలనంగా మారింది. పని ప్రదేశాల్లో మహిళల భద్రత, సమాన వేతనాల కోసం పోరాడుతున్న 'విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' (ఔజజ) వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న రేవతి, పద్మప్రియ ఈ నిర్ణయంపై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంస్థలో అధికారం చేతులు మారినప్పటికీ ప్రాధాన్యతలు మారలేదని, 'అమ్మ'లో ఇంకా పితృస్వామ్య ధోరణులు, అధికార రాజకీయాల ప్రభావం కొనసాగుతూనే ఉందని వారు ఆరోపించారు. తాము ఎన్నో దశాబ్దాలుగా ఈ రంగానికి సేవ చేశామని, భవిష్యత్తు మెరుగ్గా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మలయాళ సినిమా ఎప్పటికీ తమదేనని, దాని కోసం పనిచేయడానికి ఎలాంటి సంస్థ సభ్యత్వాలు అవసరం లేదని వారు కుండబద్దలు కొట్టారు.

# హీరోల తప్పులను ఎత్తి చూపడం చాలా కష్టం



మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, హీరోయిన్ పార్వతి తిరువోతు జంటగా నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ఐనోబడీ'. నిస్సాం బషీర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్ బ్యాంక్ ఉద్యోగి రాజీవన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా మలయాళంలో ఈ నెల 9న, తెలుగులో 10న థియేటర్లలో విడుదల కాబోతోంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నటి పార్వతి మలయాళ చిత్ర పరిశ్రమలోని ప్రస్తుత పరిస్థితులపై, హీరోల చుట్టూ అలుముకున్న కల్చర్‌పై చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

గడిచిన ఎనిమిది, తొమ్మిదేళ్లలో మలయాళ సినీ పరిశ్రమలో కొన్ని మార్పులు వచ్చిన మాట వాస్తవమే అయినా... అవన్నీ మనస్ఫూర్తిగా వచ్చినవి కావని పార్వతి కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల నుంచి వచ్చిన విమర్శలు, మీడియా నిరంతరం చూపించిన శ్రద్ధ వల్లే ఇండస్ట్రీలో ఆ మార్పులు జరిగాయని ఆమె అభిప్రాయపడ్డారు. మలయాళ చిత్రసీమలో స్టార్ హీరోలను పూజించే సంస్కృతి అలాగే కొనసాగుతోందని, ఇక్కడి సూపర్‌స్టార్లను దేవుళ్లలా పూజించడం వల్లే వారి తప్పులను ఎత్తిచూపడం ఎవరికైనా చాలా కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఉండటం వల్లే ఇండస్ట్రీలో బాగా పలుకుబడి ఉన్న వ్యక్తులు, కొత్తగా వచ్చే వారిపై తమ అధికారాన్ని చాలా సులభంగా చెలాయిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పలుకుబడి ఉన్నవారు కొత్తవారి టాలెంట్‌ను తొక్కేస్తూ, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సినిమా రంగంలో సానుకూల మార్పులు చాలా నెమ్మదిగా సాగుతుండటం తనకు ఎంతో నిరాశ కలిగిస్తోందని... అయినప్పటికీ ఇండస్ట్రీలో మహిళల హక్కుల కోసం, పని చేసేందుకు అనువైన మంచి వాతావరణం కోసం తమ మహిళా సంఘం చేస్తున్న పోరాటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆపేది లేదని పార్వతి స్పష్టం చేశారు.

# యాక్షన్ మోడ్‌లోకి మెగాస్టార్..

## హైదరాబాద్‌లో 'మెగా158' భారీ ఫైట్ సీక్వెన్స్ షురూ

మెగాస్టార్ చిరంజీవి తన 158వ సినిమా కోసం యాక్షన్ మోడ్‌లోకి ప్రవేశించారు. దర్శకుడు బాబీ కొల్లితో ఆయన చేస్తున్న ఈ ప్రాజెక్టులో ఓ భారీ యాక్షన్ ఘట్టం చిత్రీకరణ మొదలైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న రెండో షెడ్యూల్‌లో భాగంగా ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ సారథ్యంలో ఈ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఈ యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులకు వింటేజ్ చిరంజీవిని గుర్తుకు తెచ్చేలా ఉంటాయని చిత్ర యూనిట్ చెబుతోంది.



'మెగా158' (వర్కింగ్ టైటిల్) రెండో షెడ్యూల్ జూన్ 22న హైదరాబాద్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీనిపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ గతంలోనే ప్రకటన విడుదల చేసింది. "పొల్లాచ్చి అందాల నుంచి మరో భారీ ఘట్టంలోకి అడుగుపెట్టాం. మెగాస్టార్ ప్రతి షాట్‌ను ఓ ఉత్సవంగా మారుస్తున్నారు" అని పేర్కొంది. అంతకుముందు తమిళనాడులోని పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్‌ను చిత్ర బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.

'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల యువనటి అనస్వరా రాజన్‌ను చిత్ర బృందంలోకి అధికారికంగా స్వాగతించారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ కణ్ణన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కొల్లా అవినాశ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత ఏడాది చిరంజీవి పుట్టినరోజున ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాత్ర కోసం చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను పంచుకుని అభిమానులను ఉత్సాహపరిచారు. 'ది బ్లేడ్ దట్ సెట్ ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com